# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
ఆదివారం 31, మార్చి 2024 16 పేజీలు

ఎన్నికలలో విధులు నిర్వహించే వారికి

## పోస్టల్ బ్యాలెట్ కల్పించాలి

2లో... రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్




పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: పార్లమెంట్ ఎన్నికలలో విధులు నిర్వహించే ప్రతి ఉద్యోగికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు.



**రంజాన్ వేళలు**

ఇఫ్తార్
సా॥ 06 : 39

సహర్
ఉ॥ 04 : 53

## రాజన్న ఆలయంలో వైభవంగా రథోత్సవం



వేములవాడ, ప్రభాతవార్త: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో గత నాలుగు రోజులుగా శివ కల్యాణ ఉత్సవాలు జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా నాల్గవ రోజు వైభవంగా రథోత్సవం నిర్వహించారు. భక్తజన కోటికి ఆరాధ్యులైన స్వామివారు పట్టణ పురవీధుల్లో ఊరేగారు. కనుల పండుగగా సాగిన ఈ రథోత్సవాన్ని వేలాది మంది భక్తులు తిలకించి తన్మయత్వం పొందారు. ఆలయంలో ఏటా జరిగే కల్యాణ ఉత్సవాల్లో భాగంగా జరిగిన రథోత్సవాన్ని తిలకించేందుకు చుట్టూ పక్కల ప్రాంతాల నుంచే గాక, పొరుగు జిల్లాల నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.

2లో..

## గల్ఫ్ ఓటర్లను మోసం చేసిన

# బీఆర్ఎస్,బిజెపి



- పది సంవత్సరాలుగా గల్ఫ్ ఓటర్ల ఒక్క సమస్య పరిష్కారం రాలేదు
- జగిత్యాలలో పిఎం, సీఎంను కలిసి వినతిపత్రం ఇచ్చిన గల్ఫ్ బాధిత సంఘాలు
- గల్ఫ్ కార్మికుల సమస్యల పరిష్కరిస్తానన్న సీఎం

2లో..





జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త : ఉన్న ఊరు కన్న తల్లిదండ్రులను, భార్య బిడ్డలను వదిలి దేశంగానీ దేశాలు వెళ్లి నాలుగు రాళ్లు సంపాదించుకుందామని వెళ్లిన గల్ఫ్ కార్మికులకు తీవ్ర నష్టాలతో స్వగ్రామాలకు చేరుకొని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. గల్ఫ్ దేశాలకు వెళ్లేటప్పుడే అనేక మోసాలు జరగడంతో కొందరు స్వదేశానికి తిరిగి రాగా కొందరు విధి వక్రీకరించి అక్కడనే మృత్యువాత పడగా కొందరు చేసిన పనికి వేతనాలు రాక అక్కడే కష్టాలకు ఓర్చుకుంటూ ఉంటున్న వారికి గత 10 సంవత్సరాల నుండి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి సహకారాలు చేయకపోవడంతో తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఈ నేపథ్యంలో 2024 పార్లమెంట్ ఎన్నికలలో నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థులుగా కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు అభ్యర్థులను ప్రకటించాయి.

## సాంకేతిక పరిజ్ఞానంతో నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషి చేయాలి

- నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి, కన్విక్షన్ రేట్ పెంచాలి
- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్




16లో...

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్రీయ పరిశోధనతో సమగ్ర విచారణ చేపట్టి నేరాల నియంత్రణ చేసి చట్టపరంగా సమగ్ర సాక్ష్యాధారాలతో నేరస్థులకు శిక్ష పడే విధంగా కృషి చేయాలని అధికారులకు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ సూచించారు.

## లక్ష్యాలను భద్రతతో సాధించుకోవాలి

- ఆర్జీ 3 అధికారులకు, సిబ్బందికి అభినందనలు
- సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త: నిర్దేశించిన బొగ్గు రవాణా లక్ష్యాలను భద్రతతో సాధించుకోవాలని సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం పిలుపునిచ్చారు. శనివారం సింగరేణి ఆర్జీ 3 ఏరియాలోని సైలో బంకర్‌ను సందర్శించి, బొగ్గు రవాణా చేసే విధానాన్ని పరిశీలించారు.



2లో...

# గల్ఫ్ ఓటర్ల చూపు ఎటువైపో

మొదటి పేజి తురువాయి..

కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా తాటిపర్తి జీవన్‌రెడ్డి,బిజెపి పార్టీ అభ్యర్థిగా సిట్టింగ్ ఎంపి ధర్మపురి అరవింద్,బిఆర్ఎస్ అభ్యర్థిగా బాజిరెడ్డి గోవర్ధన్‌లను ప్రకటించాయి.కాగా నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో 16,89,957 ఓట్లు ఉండగా,గల్ఫ్ కార్మికుల ఓట్లు 3,75,255 మంది ఓటర్లు ఉన్నారు.దీంతో కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ పార్టీల అధినాయకత్వం గల్ఫ్ కార్మికుల ఓట్లు ఈ ఎన్నికల్లో ఎటువైపు మొగ్గు చూపుతారని సమాలోచనలు చేస్తున్నారు.గతంలో రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం ,కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గత పదేళ్లలో గల్ఫ్ కార్మికుల సంక్షేమాన్ని విస్మరించిన నేపథ్యంలో గల్ఫ్ కార్మికుల హక్కుల కోసం శాసన మండలిలో,వివిధ వేదికలలో వారి గొంతుకగా పోరాటం చేసిన టి.జీవన్‌రెడ్డి ఈ ఎన్నికల్లో గల్ఫ్ ఓటు బ్యాంకుపై ఆశలు పెట్టుకున్నారు.నిజామాబాద్‌లో గల్ఫ్ ఓటు బ్యాంకు ప్రభావం-పరిశీలన భారతదేశంలోని 543 లోక్‌సభ నియోజకవర్గంలో అధిక గల్ఫ్ వలసలు ఉన్న పార్లమెంట్ నియోజకవర్గంలో నిజామాబాద్ కూడా ఒకటి.ఈ ప్రాంతం నుండి గల్ఫ్ దేశాలకు ఉపాది కోసం వెళ్లేవారిలో 99 శాతం పురుషులే.మహిళల వలస అత్యల్పం.నిజామాబాద్ లోక్‌సభ నియోజకర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో నిజామాబాద్ అర్బన్ (బిజెపి), ఆర్మూర్ (బిజెపి), నిజామాబాద్ రూరల్ (కాంగ్రెస్), బోధన్ (కాంగ్రెస్), బాల్కొండ (బిఆర్ఎస్), కోరుట్ల (బిఆర్ఎస్), జగిత్యాల (బిఆర్ఎస్), ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.2024 ఫిబ్రవరి 8న ఎలక్షన్ కమీషన్ ప్రకటించిన గణాంకాల ప్రకారం నిజామాబాద్ పార్లమెంట్‌లో 7,99,458 మంది పురుషులు,8,90,411 మంది మహిళలు,1,088 ట్రాన్స్‌జెండర్లు మొత్తం 16,89,957 మంది ఓటర్లు ఉన్నారు. గల్ఫ్ ఓటు బ్యాంకు గల్ఫ్ దేశాలలో పనిచేస్తున్న ఒక వలస కార్మికుడు,ఇండియాలో ఉన్న తన కుటుంబ సభ్యులలో కనీసం ఇద్దరినీ ప్రభావితం చేస్తాడని అంచనా.గత పదేళ్లలో గల్ఫ్ దేశాల నుంచి వాపస్ వచ్చి గ్రామాలలో నివసిస్తున్న ఒక కార్మికుడు,కనీసం తాను ఒక్కడైనా ప్రభావితం అవుతాడని మరో అంచనా.ఈ విశ్లేషణ ప్రకారం గల్ఫ్ దేశాలలో ఉన్న కార్మికుల కుటుంబ సభ్యులు,గల్ఫ్ రిటనీలు కలిసి నిజామాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలో 3,75,255 ఓటు బ్యాంకు ఉన్నదని అంచనా.ఇది మొత్తం ఓట్లలో 22.21 శాతం.

**అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా గల్ఫ్ ఓటు బ్యాంకు:** నిజామాబాద్ అర్బన్ 46,286 (15.45శాతం) నిజామాబాద్ రూరల్ 59,303 (23.33శాతం),బోధన్ 42,243 (19.09శాతం),ఆర్మూర్ 54,946(26.07శాతం),బాల్కొండ 58,237(25.85శాతం),కోరుట్ల 57,965 (23.75శాతం),జగిత్యాల 56,275(23.99శాతం). ఒక్కడ కాంగ్రెస్,బిజెపి,బిఆర్ఎస్ పార్టీల మధ్య త్రిముఖ పోటీ ఉంటుంది.బిజెపి తన అభ్యర్థిగా సిట్టింగ్ ఎంపి ధర్మపురి అరవింద్‌ను ప్రకటించింది.నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను బిఆర్ఎస్ తన అభ్యర్థిగా ప్రకటించింది.గత ఎన్నికల్లో ఓడిపోయిన బిఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల కవిత ఈసారి రంగంలో లేకపోవడం,ఢిల్లీ లిక్కర్ స్కాంలో తీహార్ జైలులో ఉండటం వలన బిఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం తగ్గింది.కాంగ్రెస్ అభ్యర్థిగా ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డిని ప్రకటించారు.ప్రధాన పోటీ మాత్రం కాంగ్రెస్-బిజెపిల మధ్యనే ఉంటుందనే అభిప్రాయం వ్యాపించింది.గల్ఫ్ దేశాలలో బిజెపి అనుబంధ సంఘాలు చురుకుగా ఉన్నాయి.అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత బిఆర్ఎస్ ఎన్నారై విభాగం డీలా పడింది.భాతర జాగృతి అన్ని కమిటీలను కల్వకుంట్ల కవిత రద్దు చేశారు.గత పదేళ్లుగా కొంత చురుకుగా,కొంత నిద్రావస్థలో ఉన్న ప్రవాసీ కాంగ్రెస్ శ్రేణులు ఇప్పుడు రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తున్నాడు.

**టిఆర్ఎస్‌కు దూరమైన గల్ఫ్:** 2015 జూన్‌లో బహ్రెయిన్‌లో కార్మికులతో సహపంక్తి భోజనాలు చేసిన సందర్భంలో అప్పుడు నిజామాబాద్ ఎంపిగా ఉన్న కల్వకుంట్ల కవిత గల్ఫ్ ఎనిమిదో సెగ్మెంట్ అని ప్రేమగా చెప్పుకున్నాడు.తెలంగాణ ప్రభుత్వం గల్ఫ్ కార్మికుల సంక్షేమాన్ని విస్మరించడంతో గల్ఫ్ కార్మికుల కుటుంబాలు తమ కోపాన్ని చూపించారు.ఫలితంగా 2019 పార్లమెంట్ ఎన్నికల్లో కవిత పరాజయం పాలయ్యారు.ఒయాసిస్సులా ఉన్న ఆమె రాజకీయ జీవితం ఎండమావిగా మారడానికి గల్ఫ్ ఓటు బ్యాంకు ఒక కారణం అయింది.

**2019 పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్‌ను ముంచిన గల్ఫ్ తుఫాన్ :** 2018 డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు గెలిచారు.రాష్ట్రంలో రెండోసారి టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడింది.సరిగ్గా నాలుగు నెలలు తర్వాత 2019 ఏప్రిల్‌లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో సిట్టింగ్ టిఆర్ఎస్ ఎంపి కల్వకుంట్ల కవిత ఓడిపోయారు.బిజెపి అభ్యర్థి ధర్మపురి అరవింద్ గెలిచారు.నాలుగు నెలల్లోనే ఓటర్లు అనూహ్యమైన విభిన్నమైన తీర్పు ఇవ్వడానికి గల ప్రధాన కారణాలలో గల్ఫ్ కార్మికుల సమస్యల ఒక ప్రధాన కారణం అని తేలింది.టిఆర్ఎస్ రెండోసారి అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు అయినా గతంలో ఇచ్చిన ప్రధానమైన హామీలు గల్ఫ్ మృతులకు రూ.5 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వకపోవడం,గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి రూ.500 కోట్ల బడ్జెట్ కేటాయించకపోవడం,సమగ్ర ఎన్నారై పాలసీ ప్రకటించకపోవడం,గల్ఫ్ కార్మికుల సంక్షేమం బోర్డు ఏర్పాటు చేయకపోవడం గల్ఫ్ కార్మికుల కోపానికి కారణమైంది. కొందరికీ కాంగ్రెస్‌పై అభిమానం ఉన్నా అప్పుడు గెలిచే పరిస్థితి లేనందున బిజెపివైపే మొగ్గు చూపారు.

**ఇప్పుడు గల్ఫ్ ఎటువైపు:** రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో తెలంగాణలో గల్ఫ్ కార్మికుల కుటుంబాల ఓటు బ్యాంకు ప్రభావం ఎలా ఉండబోతుంది అనే అంశంపై ఇటీవల ఒక ప్రాథమిక పరిశీలన జరిగింది.గతంలో రాజకీయ వ్యూహకర్తలు ప్రశాంత్ కిశోర్,సునీల్ కొనుగోలు టీములు,వివిధ సర్వే సంస్థలు చేసిన విశ్లేషణలను కూడా పరిగణలోకి తీసుకోవడం జరిగింది.తెలంగాణలోని నిజామాబాద్ కరీంనగర్, ఆదిలాబాద్, పెద్దపల్లి,జహీరాబాద్,మెదక్,వరంగల్,హైదరాబాద్ ఎనిమిది లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలోని గల్ఫ్ మైగ్రేషన్ కారిడార్ నుండి ప్రస్తుతం ఎంత మంది గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్నారు.విదేశీ మారకద్రవ్యం ఎంత పంపించారు.గత ఐదేళ్లలో ఎంత మంది గల్ఫ్ నుంచి వాపస్ వచ్చారు. గల్ఫ్ నుంచి వాపస్‌వచ్చిన వారు కానీ,వారి కుటుబ సభ్యులు కానీ సర్పంచ్,వార్డు మెంబర్, ఎంపిటిసి, మున్సిపల్ కౌన్సిలర్,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లాంటి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏ మేరకు చురుకుగా పాల్గొన్నారు.ఎంతమంది గెలుపొందారు,వారి రాజకీయ చైతన్యం ఏ మేరకు ఉన్నది అనే విషయాలను పరిశీలించడం జరిగింది.

**గల్ఫ్‌పై కాంగ్రెస్ ఆశలు :** 2023 డిసెంబర్ 7న తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజుల్లో గల్ఫ్ కార్మికులకు ఇచ్చిన హామీలలో కొంత వరకు నెరవేర్చింది.గల్ఫ్ దేశాలలో మృతి చెందిన వలస కార్మికుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లింపును ఇటీవల వేములవాడలో ప్రారంభించింది. కేరళ,పంజాబ్ లాంటి రాష్ట్రాల కంటే మెరుగైన ఎన్నారై పాలసీ (ప్రవాసీ విధానం) తెస్తామన్న కెసిఆర్,కెటిఆర్‌ల హామీలు అటకెక్కాయి.విదేశీ పెట్టుబడులు,ఎన్నారైల పెట్టుబడులపై ఉన్న ప్రేమ ప్రవాసీ కార్మికులపై లేదు.గల్ఫ్ నుంచి వాపస్ వచ్చిన వారిని ఆదుకోవడానికి కేంద్రంలోని బిజెపి,రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వాలు ఎలాంటి పునరావస కార్యక్రమాలు చేపట్టలేదు.

**ప్రవాసుల దేశభక్తిపై బిజెపి ఆశలు:** కన్న ఊరును వదిలిపెట్టి సుదూర తీరాలలో విదేశాలలో నివసిస్తున్న ప్రవాస భారతీయులకు సహజంగానే మాతృభూమిపై మమకారం ఉంటుంది.గల్ఫ్ దేశాలలో నివసించే భారతీయులను ఆకర్షించేందుకు బిజెపి జాతీయవాదం,దేశభక్తి,విదేశాలలో భారతీయులకు గౌరవం లభిస్తున్నది అనే అస్త్రాలను ప్రయోగిస్తున్నది.కడుపు నింపని భావోద్వేగాలు ఎంత వరకు పనిచేస్తాయో చూడాలి.

**ఒకసారి గత చరిత్ర చూద్దాం:** 7 డిసెంబర్ 2018 నాడు తెలంగాణ అసెంబ్లీకి రెండవసారి జరిగిన ఎన్నికల్లో నిజామాబాద్,కరీంనగర్,అదిలాబాద్ మూడు లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలోని 21 అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొత్తం టిఆర్ఎస్ అభ్యర్థులు ఎమ్మెల్యేలుగా గెలుపొందారు.నాలుగు నెలల తర్వాత 19 ఏప్రిల్ 2019 నాడు జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు పూర్తిగా వ్యతిరేకమైన తీర్పునిచ్చారు.రాష్ట్రంలో ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ ముగ్గురు సిట్టింగ్ టిఆర్ఎస్ ఎంపిలు ఓడిపోయారు.బిజెపి అభ్యర్థులు గెలిచారు.నిజామాబాద్ లోక్‌సభ స్థానంలో ముఖ్యమంత్రి కెసిఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత(టిఆర్ఎస్)పై ధర్మపురి అరవింద్ (బిజెపి) గెలుపొందారు.కరీంనగర్‌లో బోయినపల్లి వినోద్‌కుమార్ (టిఆర్ఎస్) పై బండి సంజయ్(బిజెపి) విజయం సాధించారు.ఆదిలాబాద్ (ఎస్టీ)లో గోడం నగేష్(టిఆర్ఎస్) పై సోయం బాపురావు (బిజెపి) గెలిచారు.

**ప్రధాని మోదీకి గల్ఫ్ కార్మికులు రాసిన బహిరంగ లేఖ:** ఇటీవల జగిత్యాల పర్యటనకు వచ్చిన ప్రధాని మోదీకి గల్ఫ్ కార్మికులకు సామాజిక భద్రత,సంక్షేమం,కేంద్ర ప్రభుత్వ పక్షాన సౌకర్యాల కల్పన,హక్కుల గురించి వలస కార్మిక నాయకులు బహిరంగ లేఖ రాసారు.గల్ఫ్ జెఎసి ఛైర్మన్ గుగ్గిల్ల రవిగౌడ్,గల్ఫ్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్‌రెడ్డి,టిపిసిసి ఎన్నారై సెల్ ఇంటర్నేషనల్ కన్వీనర్ మంద భీంరెడ్డి,ప్రవాసీ మిత్ర లేబర్ యూనియన్ నాయకులు సయిండ్ల రాజిరెడ్డి,ఎం.నాగభూషణంలు లేఖపై సంతకాలు చేశారు.గల్ఫ్ దేశాలలో 88 లక్షల మంది వలస కార్మికులు నివస్తున్నారని భారత ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి.విదేశి మారక ద్రవ్యాన్ని పొందే దేశాలలో భారతదేశం ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉన్నది.2023లో 125 బిలియన్ యుఎస్ డాలర్ల (10 లక్షల 25 వేల కోట్ల రూపాయల) విలువైన విదేశీ మారకాన్ని భారతదేశం పొందింది.ఇది భారతదేశ స్థూల దేశీయోత్పత్తి (జిడిపి)లో 3.4 శాతం.భారత్ పొందే విదేశీ మారకంలో సగానికి పైగా గల్ఫ్ దేశాల నుంచే లభిస్తున్నది.గమ్యస్థాన గల్ఫ్ దేశాల అభివృద్ధిలో పాలుపంచుకుంటూ భారతదేశానికి అత్యధిక విదేశీ మారకద్రవ్యం పంపిస్తున్న ప్రవాస భారతీయ కార్మికుల సేవలను గుర్తించాలని మిమ్ములను కోరుతున్నాము.గత పదేళ్లలో మీరు ప్రధానమంత్రి హోదాలో సౌదీ అరేబియా,యూఏఈ,ఓమాన్,కువైట్,ఖతార్,బహరేన్,ఆరు అరబ్ గల్ఫ్ దేశాలలో పర్యటించారు.భారత్-గల్ఫ్ దేశాల మధ్య మీరుచేసుకున్న ద్వైపాక్షిక ఒప్పందాలలో వ్యాపార వాణిజ్య ఒప్పందాలే ఎక్కువ.గల్ఫ్ వలస కార్మికుల సమాజిక భద్రత,సంక్షేమం గురించి పెద్దగా పట్టించుకోలేదు.కరోనా సందర్భంగా వందే భారత్ ఫ్లయిట్స్ ,చార్టర్డ్ ఫ్లయిట్స్‌లలో విదేశాల నుంచి భారత్‌కు వచ్చిన మన పౌరుల నుంచి రెండింతలు,మూడింతలు విమాన చార్జీలు వసూలు చేయడం వలన పేద వలస కార్మికులు నష్టపోయారు.కరోనా సందర్భంగా హడావిడిగా వాపస్ వచ్చిన ప్రవాసీ కార్మికులకు గల్ఫ్ దేశాల కంపెనీ యాజమాన్యాల నుంచి రావాల్సిన ఉద్యోగ అనంతర ప్రయోజనాల (ఎండ్ ఆఫ్ సర్వీస్ బెనిఫిట్స్) పొందేందుకు న్యాయ సహాయాన్ని అందించండి. భారత దేశం నుండి విదేశాలకు వెళ్లే ప్రతి పౌరుడి వివరాలను భారతీయ విమానాశ్రయాల్లో రిజిస్ట్రేషన్ చేయాలి. పస్తుత ప్రభుత్వాలు అమలుచేస్తున్న సామాజిక సంక్షేమ పథకాలలో గల్ఫ్ దేశాలలో నివసిస్తున్న కార్మికులు,గల్ఫ్ దేశాల నుంచి వాపస్ వచ్చి గ్రామాలలో ఉన్న వారిని లబ్దిదారులుగా పరిగణించాలి.రేషన్‌కార్డు లేదనే సాకుతో సంక్షేమ పథకాలకు వారిని దూరం చేయొద్దు. సిఎంను కలిసిన గల్ఫ్ ఎన్నారైలు: కాంగ్రెస్ పార్టీ ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ టిపిసిసి ఎన్నారై విభాగం ప్రతినిధులు,గల్ఫ్ సంఘాల నాయకులు మార్చి 2న సిఎం రేవంత్‌రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు.గల్ఫ్‌దేశాల్లో మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇచ్చేందుకు జీవో విడుదల గురించి కసరత్తు చేయాలని సిఎం కార్యదర్శి షానవాజ్ ఖాసీంను రేవంత్‌రెడ్డి వెంటనే ఆదేశించారు. దుబాయి పర్యటనకు రావాలని ఆహ్వానించారు.ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి నేతృత్వంలో టిపిసిసి ఎన్నారై సెల్ ఛైర్మన్ డా.బిఎం వినోద్‌కుమార్,గల్ఫ్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్‌రెడ్డి,టిపిసిసి ఎన్నారై సెల్ ఇంటర్నేషనల్ కన్వీనర్ మంద భీంరెడ్డి,ఓమాన్‌లోని ఇండియన్ సోషల్ క్లబ్ తెలంగాణ విభాగం అధ్యక్షులు గుండేటి గణేష్,నేషనల్ వర్కర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ ఛైర్‌పర్సన్ సిస్టర్ లిసీ జోసెఫ్‌లు గల్ఫ్ సమస్యలను ముఖ్యమంత్రికి వివరించారు. టిపిసిసి కార్యనిర్వాహకఅధ్యక్షులు, ఎమ్మెల్సీ బి.మహేష్‌కుమార్‌గౌడ్, వేములవాడ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లిసత్యం,సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ కెకె మహేంధర్‌రెడ్డిలు ఆ బృందంలో ఉన్నారు.కాగా అనేక సంవత్సరాల నుండి దుర్భర జీవితాలు అనుభవిస్తున్నా గల్ఫ్ కార్మికులు ఇతర రాష్ట్రాల వలె తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వాలు గల్ఫ్ పాలసీలను అమలు చేయకపోవడంతో ఈ పార్లమెంట్ ఎన్నికలలో ఏ పార్టీకి ఓటు వేస్తారోనని ప్రధాన పార్టీనా అధినాయకత్వం తర్జన భర్జన పడుతున్నారు.

# రాజన్న ఆలయంలో వైభవంగా రథోత్సవం

మొదటి పేజి తురువాయి..



ఈ నేపథ్యంలో మధ్యాహ్నం 3గంటలకు మొదలైన కార్యక్రమం సాయంత్రం 5గంటలకు ముగిసింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, ఇత పార్టీల నాయకులు, ఆలయ అధికారులు, అర్చకులు, పట్టణ ప్రజలు, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలలో విధులు నిర్వహించే వారికి

# పోస్టల్ బ్యాలెట్ కల్పించాలి

మొదటి పేజి తురువాయి..



శనివారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యంపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ పోలింగ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ ముగిసిన వెంటనే సదరు ఉద్యోగులందరికీ తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ అందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ కాన్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ ఎన్నికల విధి నిర్వహణ కారణంగా పోలింగ్ రోజు ఓటు వేసే అవకాశం లేని ప్రభుత్వ శాఖల ఉద్యోగులకు కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్స్ సదుపాయం కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు హనుమ నాయక్, బి.గంగయ్య, జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి, తహశీల్దార్‌లు, సంబంధిత అధికారుల, ఎఓ శ్రీనివాస్, డిటి.ప్రవీణ్ తదితరులున్నారు.

# లక్ష్యాలను భద్రతతో సాధించుకోవాలి

మొదటి పేజి తురువాయి..

ఈ సందర్భంగా ఆర్జీ 3 ఏరియా జిఎం ఎన్.సుధాకర్ రావు సైలో బంకర్ ద్వారా చేస్తున్న బొగ్గు రవాణా వివరాలతోపాటు నిర్దేశించిన బొగ్గు రవాణా లక్ష్యాలకు అనుగుణంగా తీసుకున్న చర్యలను వివరించారు. ఈసందర్భంగా సిఅండ్ఎండి ఈ ఆర్థిక సంవత్సరానికి గాను నిర్దేశించిన బొగ్గు రవాణా లక్ష్యాన్ని అధిగమించినందుకు గాను ఆర్జీ 3 ఏరియా అధికారులకు, ఉద్యోగులకు అభినందనలు తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా వారితోపాటు ఏరియా ఇంజనీర్ పి.ఎలీషా, ప్రాజెక్ట్ అధికారి ఎన్.రాధాకృష్ణ, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సిహెచ్.వెంకట రమణ, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఆర్.శ్రీనివాస్, సిహెచ్‌పి డిజిఎం కాశీ విశ్వేశ్వర్ రావు, నాణ్యత అధికారి బివి.సత్య నారాయణ, మెనేజర్ ఉదయ్ హరిజన్‌తోపాటు ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# అక్రమ విద్యుత్ కనెక్షన్లు నిరసిస్తూ సెస్ ఎదుట నిరసన

గంభీరావుపేట, ప్రభాతవార్త: అక్రమ విద్యుత్ కనెక్షన్లు ఏర్పాటు చేసుకోవడాన్ని నిరసిస్తూ దోసలగూడెం కాలనీవాసులు శనివారం గంభీరావుపేట మండల కేంద్రంలోని సెస్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తంచేశారు. నేతికుంటపల్లి శివారులోని వ్యవసాయ భూములకు కొంత మంది అక్రమ విద్యుత్ కనెక్షన్లతో వాగు ద్వారా పంట పొలాలకు మోటర్లు నడిపించుకుంటున్నారని ఆరోపించారు. అక్రమ కనెక్షన్లకు పాల్పడుతూ అనేక మందిని ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. అక్రమ కనెక్షన్లను నిరోధించాలని సెస్ అధికారులు విన్నవించిన ఏలాంటి చర్యలు తీసుకోవడంలేదని ఆరోపించారు. అక్రమ కనెక్షన్లలో అధికారులు చేతివాటం ప్రదర్శిస్తుండి వారిపై చర్యలు తీసుకోలేని పరిస్థితిలో ఉన్నారని అధికారుల తీరుపై మండిపడ్డారు. సెస్ ఎఈ, సెస్ డైరెక్టర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అక్రమ విద్యుత్ కనెక్షన్ల ద్వారా నడిపిస్తున్న మోటర్లను తక్షణం తొలగించి వారిపై చర్యలు తీసుకోవాలని



డిమాండ్ చేశారు. లేని పక్షంలో కనెక్షన్లు తొలగించే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కాలనీవాసులు రెడ్డిమల్ల రాజనర్సు, దోసల రాజులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## డిండిలో ఘనంగా 75వ ఉర్సూ షరీఫ్

డిండి, మార్చి 30,ప్రభాతవార్త: మండల కేంద్రంలోని హజరత్ ఖాజయే ఖాజుగా ఖాజా మోహినొద్దీన్ (అజ్మీర్‌దర్గా), హజ్రత్ ఖాజా సయ్యద్‌షా అమీరొద్దీన్ దర్గా 75వ ఉర్సూ గందోత్సవాన్ని శనివారం రోజున భక్తులు ఘనంగా నిర్వహించారు. డిండి పట్టణంలోని బల్మూరి సైదులు ఇంటి నుండి భక్తి పాటలు నడుమ బయలుదేరిన గంధం స్థానిక మహబూబ్ సుహానీ దర్గా వద్ద పాతిహా ఆనందరం దర్గా వద్దకు చేరుకుంది. దర్గాకు దట్టీలు పూలు మాలీదా సమర్పించి భక్తులు తమ మొక్కులను చెల్లించుకున్నారు. రంజాన్ మాసం సందర్భంగా ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులతో పాటు భక్తులకు ఇఫ్తార్ విందు దర్గా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో దర్గా సయ్యద్ షా షర్ఫొదిన్, సైదులు,చాంద్ పాషా, శ్రీధర్, చంద్రయ్య, బాబా, మల్లయ్య, టీ సైదులు,వెంకట్ రెడ్డి,నారయ్య, కర్ణాకర్‌రెడ్డి,



గంగాధర్,యాదగిరి, రమేష్, మన్నెమ్మ, అనసూయ, పార్వతమ్మ, చిన్నమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు చెల్లించాలని వినతి

దేవరకొండ, మార్చి 30, ప్రభాతవార్త:




దేవరకొండ పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రిలోని వివిధ విభాగాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు 4 నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ శనివారం ఏఐటిసి ఆధ్వర్యంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాములు నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు నూనె రామస్వామి మాట్లాడుతూ 4నెలలుగా జీతాలు రాకపోవడంతో కాంట్రాక్ట్ శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ గార్డులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం నెలనెల జీతాలు చెల్లించకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. ప్రతి నెల ఒకటో తేదిన వేతనాలు ఇవ్వకపోతే ఏప్రిల్ ఒకటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెకు దిగుతామని తెలిపారు. వినతి పత్రం ఇచ్చిన వారు ఏఐటియుసి మండల కార్యదర్శి అల్లమోని మల్లయ్య, కార్మికులు రామేశ్వరమ్మ, తారమ్మ, వెంకటయ్య, కాశయ్య, శ్రీను, సరిత, ఆదిలక్ష్మి, పద్మ, లక్ష్మమ్మ, శాంతి తదితరులు ఉన్నారు.

## గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి చేయూత


వలిగొండ ప్రభాతవార్త: మండలంలోని అరూర్ గ్రామానికి చెందిన ఎండి.ఖలీల్ ఇటీవల కాలంలో మృతిచెందగా శనివారం మృతుని ఇద్దరు కుమార్తెలకు ఒక్కరికి రూ.50వేలు చొప్పున ఫిక్స్ డిపాజిట్ చేసి సంబంధించిన పాస్ బుక్కులు వారి కుటుంబ సభ్యులకు స్థానిక గణేషన ఉత్సవ కమిటీ సభ్యులు అందజేయడం జరిగింది. సభ్యులు మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి సహకారం చేసిన తుమ్మల నరసయ్య సేవా సమితి సభ్యులకు, 1999 ఎస్ఎస్‌సి బ్యాచ్ సభ్యులకు, సహకరించిన వారికి ఒక్కరికి ఉత్సవ కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## పార్టీ మార్పులపై వస్తున్న ప్రచారాలన్నీ పుకార్లే

**భువనగిరి, ప్రభాతవార్త :** భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి పార్టీ మారుతున్నారని జరుగుతున్న ప్రచారం వట్టి వదంతువులేనని తుంగతుర్తి, ఆలేరు మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్, గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిలు కొట్టి పారేశారు. శనివారం వారు జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పార్టీ అధినేత పిలుపు మేరకు ఏ కార్యక్రమం ఇచ్చినా పైళ్ళ శేఖర్‌రెడ్డి ముందుండి విజయవంతం చేశారని, భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేశం ప్రకటన అనంతరం పైళ్ళ శేఖర్‌రెడ్డి నేరుగా అభ్యర్థితో పాటు తమ నివాసానికి వచ్చారని అన్నారు. పార్టీ అభ్యర్థిని గెలిపించేందుకు ప్రతి కార్యకర్త సైనికుడి వలే పనిచేయాలన్నారు. ఇచ్చిన హామీలను విస్మరిస్తూ ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఎక్కడికక్కడ ప్రజల్లో ఎండగట్టాలని వారు పిలుపునిచ్చారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఏకకాలంలో రుణమాఫీ రూ.2లక్షలను ప్రకటించాలని, అర్హులైన వారందరికి ఇండ్లు, పెన్షన్‌లు, రేషన్‌కార్డులు పంపిణీ చేయాలన్నారు.

## నేత్రానంద దాయకంగా శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణం

వలిగొండ ప్రభాతవార్త:



మండల పరిధిలోని వర్కట్‌పల్లి గ్రామంలోని శ్రీ పద్మావతి గోదాసమేత వెంకటేశ్వరస్వామి దేవాలయం 16వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం యాదాద్రి దేవస్థాన విశ్రాంతి ప్రధాన అర్చకులు కారంపూడి నర్సింహ్మా చార్యులు ఆధ్వర్యంలో వైభవంగా, కన్నుల పండువగా వేద పండితుల మంత్రోత్సరణల మధ్య ఘనంగా నిర్వహించారు. స్వామివారి కళ్యాణానికి సోలిపురం వెంకట్ రెడ్డి దంపతులు ముత్యాల తలంబ్రాలను, పట్టువస్త్రాలు సమర్పించారు. కళ్యాణం భక్తులకు కనువిందు కలిగించే విధంగా మహిళ కోలాటబృందాలు, ఆటపాటల నడుమ, సన్నాయి వాయిద్యాల నడుమ బ్యాండ్ మేళాలతో, డప్పు చప్పుళ్లతో ఘనంగా జరిపారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ దాత సోలిపురం ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచి సోలిపురం సాగర్ రెడ్డి, సోలిపురం ఉపేందర్ రెడ్డి, సొలిపురం అమరేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కూసంగి రాములు, బోయపల్లి యాదిరెడ్డి, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## వ్యభిచార గృహాలపై పోలీసులు దాడులు

వేములవాడ, ప్రభాతవార్త: వేములవాడ పట్టణంలోని మహాలక్ష్మి వీధిలో గల వ్యభిచార గృహాలపై శుక్రవారం అర్ధరాత్రి పోలీసులు దాడులు చేశారు. డీఎస్పీ నాగేంద్ర చారి ఆధ్వర్యంలో శిశు సంక్షేమ శాఖ అధికారులు కలిసి చేసిన దాడిలో 14 మహిళలను అదుపులోకి తీసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసి తహశీల్దార్ ముందు బైండోవర్ చేశారు.

## వివాహా వేడుకల్లో జివిఆర్

మానకొండూర్, ప్రభాతవార్త :



మండల పరిధిలోని దేవంపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుడు ఇటిక్యాల మల్లయ్య కూతురు వివాహం శనివారం జరిగింది. వివాహ వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, అధికార ప్రతినిధి శాతరాజు యాదగిరి, రామంచ గోపాల్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జనగామ దేవేందర్‌రావు, రోడ్డ పృథ్వీరాజ్, మాధవరం దామోదర్‌రావు, పిట్టల మధు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి

మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూర్ మండల కేంద్రంలో గాజుల పోచయ్య అనారోగ్యంతో, కరీంనగర్ పట్టణంలో జిల్లా మైనార్టీ టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అఖిల్ గుండెపోటుతో మరణించారు. మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ఆరెపల్లి మోహన్ అంత్యక్రియల్లో పాల్గొని మృతదేహాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## కట్టంగూర్ మండలంలో ప్రత్యేక దళాల కవాతు

కట్టంగూర్,మార్చి 30,ప్రభాతవార్త: త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండలంలో శాంతి భద్రతల గురించి కట్టంగూర్ సబ్ ఇన్‌స్పెక్టర్ నన్నెపంగ శ్రీను ఆధ్వర్యంలో శనివారం మండలకేంద్రంతోపాటు, అయిటిపాములలో కవాతు నిర్వహించారు. ఈసందర్భంగా కట్టంగూర్ పోలీస్ సిబ్బందితోపాటు ఐటిబిపి కేంద్ర సాయుధ బలగాలు ఈ కవాతులో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎస్ఐ శ్రీను మాట్లాడుతూ గ్రామాల్లో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు.

**CHANGE OF NAME**

PATUKURI SANTHOSH REDDY S/O VENKAT REDDY R/o H.No. 1-93, Venugumatla (v),Gollapalli (M), Jagtial District (T.S) holder of Passport No.E4956566 shall henceforth be known as PATKURI SANTHOSH REDDY S/o VENKAT REDDY FOR PASSPORT.

DATE: 30-03-2024.

# నమ్మి గెలుపించిన వారి రుణం తీర్చుకుంటా : ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

కథలాపూర్, ప్రభాతవార్త



అసెంబ్లీ ఎన్నికల్లో నన్ను నమ్మి ఎమ్మెల్యేగా గెలుపించిన ప్రజల రుణం తీర్చుకుంటానని వేములవాడ ఎమె ్మల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మండలంలోని పోసానిపేట్ గ్రామంలో నిర్వహించిన కృతజ్ఞత ర్యాలీలో పాల్గొని ప్రసంగించారు. ఎమె ్మల్యేగా గెలిచిన తర్వాత మొదటి సారిగా గ్రామానికి వచ్చానని, ఘన స్వాగతం పలికిన గ్రామస్థులందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. గ్రామంలోని బీరయ్య ఆలయానికి బోరు మోటర్, సీసీ రోడ్డు నిర్మాణానికి రూ. 5లక్షలు, మాల, మాదిగ సంఘాల కమ్యూనిటీ హాల్కై రూ. 3లక్షల చొప్పున అందించామని, గ్రామంలో ఎలాంటి సమస్య అయినా పరిష్కరిస్తూ అభివృద్ధి చేస్తానని హామి ఇచ్చారు. గ్రామంలో బీసీ కాలనీ అభివృద్ధి చేయాలని ఎమె ్మల్యే ఆదిని కోరగా సానుకూలంగా స్ప ందించి ఎన్నికల నియామవళి తర్వాత పూర్తి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జలపతిరెడ్డి, పట్కం సంజీవ్, సంజీవ్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు, ఎంజీ.రెడ్డి, పురుషోత్తం, ముదం నరేష్, ఎన్ఆర్ఐ రాజేందర్, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.




## పోచమ్మ గుడి ముందు అక్రమ నిర్మాణం తొలగించాలి

రాయికల్, ప్రభాతవార్త



పట్టణంలోని పోచమ్మ గుడి ముందుర వేరే మతానికి చెందిన ఒక వ్యక్తి నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణం చేస్తున్నాడని అట్టి నిర్మాణం తొలగించాలని కోరుతూ పట్టణ ప్రజలు, కుల సంఘాలు, హిందూ ధార్మిక సంస్థలు నిరసనతో రాయికల్ మున్సిపల్ కమీషనర్, రాష్ట్ర, జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాటా ్లడుతూ పోచమ్మ గుండి బాత్ రూంపై ఇంటి నిర్మాణం చేస్తున్నాడని, హిందువుల ఆరాధ్య దైవం, గ్రామ దేవత ఊరికి కాపాడే పోచమ్మ అమ్మవారికి మేము ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రతీ స ంవత్సరం పోచమ్మకు మొక్కలు తీర్చుకుంటామని, వ్యవసాయ పనులు, పెండ్లి పనులు, అన్ని శుభకార్యాలు చేస్తుంటామన్నారు. ఇట్టి నిర్మాణంతో మతపరమైన గొడవలు చెలరేగే ప్రమాదం ఉన్నందున ఇట్టి విషయాలను గ్రహించి భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకొని ఇట్టి అక్రమ పర్మీషన్ ర ద్దు చేసి, అక్రమ నిర్మాణం తక్షణమే తొలగించాలని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ హిందూ ప్రజలు, కుల సంఘాల బాధ్యులు, హిందూ ధార్మిక సంస్థ ల సభ్యులు పాల్గొన్నారు.

## వరద కాల్వ నీటిని విడుదల చేయాలి

కథలాపూర్, ప్రభాతవార్త



వరద కాల్వతో గత 15రోజులుగా నీరు నిలిపివేయడంతో పంటలు ఎండిపోయి నష్టపోతున్నాయని కథలాపూర్, భీమారం, మేడిపల్లి మండలాల రైతులు శనివారం దుంపేట్ వరద కాల్వ వంతెనపై రెండు గంటల పాటూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు నాయకులు మాట్లాడుతూ రైతే రాజు అంటూ ప్రగల్భాలు పలుకుతున్న ప్రభుత్వాన్ని రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, 15రోజులుగా నీరు ఇవ్వకపోవడంతో చేతుకు వచ్చే దశలో ఎండిపోతున్నాయన్నారు. నీరు విడుదల అయ ఏయ వరకు తాము లేవలేమని మందులు తాగి ప్రాణాలను ఇక ్కడి వదిలిపెడుతామని వ్యదలు వెల్లగక్కారు. అటుగా వచ్చి ఎమె ్మల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ రైతులు తమ గోడు వెల్లబోసుకోవడంతో స్పందిం చిన ఎమె ్మల్యే అధికారులతో, మెట్‌పల్లి ప్రాంత రైతులతో మాట్లాడి, డబ్బా, జగ్గాసాగర్ వద్ద నీటిని విడుదల చేయించారు. దీంతో ఆది శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రైతు నాయకులు పిడుగు ఆనం దరెడ్డి, మహేందర్‌రెడ్డి, కిషన్‌రెడ్డి ్డ, గడ్డం భూంరెడ్డి, మూడు మండలాల రైతులు పాల్గొన్నారు.

## తాగునీటి సరఫరా పై సమీక్ష సమావేశం

శంకరపట్నం, ప్రభాత వార్త:

శంకరపట్నం మండల పరిషత్ కార్యాలయంలో మండల స్పెషల్ ఆఫీసర్ కె. దేవేందర్ ఆధ్వర్యంలో శనివారం గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో త్రాగునీటి సరఫరా పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ జె. అనుపమ రావు, అన్ని గ్రామాల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సమాజంలో మంచి గుర్తింపును తెచ్చుకోవాలి

పాలకుర్తి, ప్రభాత వార్త:



కన్నవారు తలదించు కునే విధంగా విద్యార్థులు పనులు చేయకుండా... నలుగురు గొప్పగా చెప్పుకునే విధంగా సమాజంలో గుర్తింపు తెచ్చు కోవాలని యూనివర్సల్ పాఠశాల కరస్పాండెంట్ మహమ్మద్ ఇస్మాయిల్ అన్నారు. యూనివర్సల్ పాఠశాలలో శనివారం 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం జరిగింది. సమావేశంలో ప్రసంగించిన మహమ్మద్ ఇస్మాయిల్ మాట్లాడుతూ.... నడక నేర్చుకునే వయసులో పాఠశాలకు వచ్చిన మీరు ఇప్పుడు నడవడి నేర్చుకోవాల్సి న అవసరం ఏర్పడిందని విద్యార్థులతో అన్నారు. మీ నడవడి మీ జీవితానికి మార్గం చూపెడుతుందని ఆయన అన్నారు. మంచి చదువులు చదివి ఇటు పాఠశాలకు అటు తల్లిదండ్రుల గౌరవాన్ని పెంచాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ అఫ్జల్, పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు నియామకం పై హర్షం

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలం కొలనూర్ రైల్వే గేట్ వద్ద రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును నేషనల్ మేనిఫెస్టో కమిటి చైర్మన్ గా నియమించడం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండేటి ఐలయ్య యాదవ్ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఐలన్న మాట్లాడుతూ.... రానున్న లోక్‌సభ ఎన్నికల్లో మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో రాష్ట్రంలో అత్యధిక మెజార్టీ సీట్లు కాంగ్రెస్ గెలవబోతుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కేంద్ర కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు, ఐదు న్యాయాలతో సంక్షేమ పథకాలు అందించబోతున్నాయని అన్నారు. పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయ రమణ రావు, వివేక్ వెంకట స్వామి, మక్కాన్‌సింగ్ రాజ్ ఠాగూర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వినోద్, ప్రేమ్ సాగర్ రెడ్డి ల నాయకత్వంలో పెద్దపల్లి పార్లమెంట్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేసి గడ్డం వంశీ కృష్ణ ని గెలిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కందుల సదాశివ్, గాజుల శివ శంకర్, గుండేటి శంకర్, తుంగని అశోక్, అసరి వెంకటేష్, పేరం కొమురయ్య, లక్కం సారయ్య, అసరి మహేందర్, గుండేటి మల్లేష్, కర్ర లక్ష్మారెడ్డి, గోపు కోమల్ రెడ్డి, గాజుల సదయ్య, గంట శ్రీనివాస్, గుండేటి కృష్ణస్వామి పాల్గొన్నారు.

## నగదు పట్టివేత

వేములవాడ రూరల్, ప్రభాత వార్త:



ఎన్నికల నిబంధనలలో భాగంగా ఎలాంటి ఆధారాలు లేకుండా తీసుకెళ్తున్న రూ. లక్ష నగదును పట్టుకుని సీజ్ చేసినట్లు వేములవాడ రూరల్ సిఐ శ్రీనివాస్ తెలిపారు. అబ్దుల్ రహమాన్ ద్విచక్ర వాహనం పై వేములవాడ నుంచి బాలరాజు పల్లెకి వెళ్తుండగా ఎదురుగట్ల వద్ద తనిఖీలు నిర్వహించగా పట్టుబడినట్లు తెలిపారు. పట్టుబడ్డ నగదుకు ఎలాంటి రసీదులు చూపించకపోవడంతో రూ. లక్ష స్వాధీనం చేసుకుని ఫ్లయింగ్ స్క్వాడ్ సిబ్బందికి అప్పగించినట్లు పేర్కొన్నారు.

## ఏఐఎంసీఈ కేపీఎస్ విద్యార్థి

కోరుట్ల, ప్రభాతవార్త



మీ ఛాంప్స్ ఇండియా వారు నిర్వహించిన ఆల్ ఇండియా గణిత విభాగ పరీక్ష ఫలితాలలో పట్టణంలోని కోరుట్ల పబ్లిక్ స్కూల్ చెందిన 5వ విద్యార్థి భీమనాతి నాగచైతన్య మూడవ ర్యాంక్ సాధించడం గర్వకారణమని పాఠశాల కరస్పాండెంట్ గుజ్జేటి వెంకటేష్ అన్నారు. ర్యాంక్ సాధించిన విద్యార్థిని సన్మానిస్తూ మీ ఛాంప్ ఇండియా వారు ఇచ్చి ప్రోత్సాహక బహుమతిని, సర్టిఫికేట్, మొమెంటోను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇలాంటి బహుమతులు విద్యార్థికి ప్రోత్సాహకాన్నిచ్చి ఇంకా మెరుగైన విద్యను అందించడానికి మా బాధ్యతను మరింతగా పెంచుతామని ఈ విజయం సాధించడానికి కారణ మైన అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు తెలిజేశామన్నారు. విద్యార్థి తల్లిదండ్రులు భీమనాతి వేణు-మానస, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఓఆర్ఎస్ పానీయాల పంపిణీ

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త



సంస్కృతీ సేవా సమితి వెల్ఫేర్ సొసైటీ కోరుట్ల ఆధ్వర్యంలో పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి వార్షిక పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు వేసవికాలం దృష్టిలో ఉంచుకొని వారికి ఓర్ఎస్ పానీయాలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు విశ్వ సాయితేజ, గౌరవ సలహాదారులు ఎండి.అమేర్, జిల్లా మణిరాజ్, శ్రీపతి హర్షిత్, రవి, శిరీష్, రాహుల్, రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఓదెల మల్లన్న హుండీ ఆదాయం రూ. 20,09,533

ఓదెల, ప్రభాత వార్త:

పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవక్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి దేవాలయంలో శనివారం పెద్దపల్లి దేవాదాయ ధర్మాదాయ శాఖ పర్యవేక్షకులు సుజాత, ఆలయ ఈవో బి. సదయ్య, ధర్మకర్తలు అలాగే భక్తులు సమక్షంలో హుండీలు విప్ప లెక్కించగా రూ. 20,09,533 వచ్చిందని, ఇందులో ఎలాంటి బంగారం, వెండి రాలేదని ఆలయ ఈవో సదయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, కర్రె కుమారస్వామి, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సిబ్బంది, ఆలయ సిబ్బంది, సేవా సమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



# వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

*గొల్లపల్లి, ప్రభాతవార్త :*

వడ్డెరులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ తెలంగాణ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు వినతిపత్రం అందించారు. అనంతరం తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శి శివరాత్రి తిరుపతి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల మేనిఫెస్టోలో వడ్డెర కులానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని ఇటీవల మంత్రివర్గ సమావేశంలో 16 కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి వడ్డెర కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయకపోవడంపై వడ్డెర కులస్తులంతా కార్పొరేషన్ ఏర్పాటు కోసం తెలంగాణ రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు,మంత్రులకు వినతి పత్రాలు అందిస్తున్నామని అన్నారు.



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వడ్డెర జీవితాలు మారుతాయని కాంగ్రెస్‌పార్టీకి రాష్ట్ర వ్యాప్తంగా వడ్డెరులు అండగా ఉండి ఓట్లు వేసి గెలిపించారని ఏదేమైనప్పటికీ తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి గ్రామ అధ్యక్షులు మాగేని మహేష్,ఉపాధ్యాక్షులు దండ్ల లక్ష్మణ్,కార్యదర్శి గండికోట విజయ్ కుమార్, కోశాధికారి దండ్ల గంగాధర్,శివరాత్రి శరత్,కుల సభ్యులు పాల్గొన్నారు.

## జగిత్యాల వార్త

## నృసింహాలయాన్ని దర్శించుకున్న ప్రభుత్వ విప్

*ధర్మపురి, ప్రభాతవార్త :*



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవాలయాన్ని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ శనివారం దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలోని అన్ని ఆలయాల్లో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి శేష వస్త్రంతో పాటు ప్రసాదాన్ని ఆయనకు అందించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ వెంట కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## నృసింహుడి హుండీ ఆదాయం రూ.30.64 లక్షలు

*ధర్మపురి, ప్రభాతవార్త :*



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురి శ్రీలక్ష్మి నరసింహస్వామి హుండీ ఆదాయాన్ని శనివారం లెక్కించగా రూ.30,64,396 ఆదాయం సమకూరింది. మార్చి 16,2024 నుండి మార్చి 30 వరకు 14 రోజులకు గాను ఇట్టి ఆదాయ సమకూరింది. అలాగే మిశ్రమ బంగారం 57 గ్రాములు, మిశ్రమ వెండి 5 కిలోలు 200 గ్రాములు సమకూరాయి. దేవస్థానం ఆవరణలో ఉదయం నుండి సాయంత్రం వరకు లెక్కించగా ఇట్టి కార్యక్రమంలో దేవాదాయ శాఖ కరీంనగర్ సహాయ కమిషనర్ చంద్రశేఖర్, దేవస్థానం ఈవో శ్రీనివాస్,దేవస్థానం ఉత్సవ కమిటీ చైర్మన్ జక్కు రవీంధర్, దేవస్థానం సూపరింటెండెంట్ కిరణ్,సీనియర్ అసిస్టెంట్ అల్వాల శ్రీనివాస్,దేవస్థానం ఉత్సవ కమిటీ సభ్యులు,స్వచ్ఛంద సేవా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పౌర హక్కుల దినోత్సవం

*ఓదెల, ప్రభాత వార్త:*

రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కులను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని తహశీల్ధార్ బి. యాకన్న అన్నారు. శనివారం ఓదెల మండలం ఇందుర్తి గ్రామంలోని ఎస్‌సి కాలనీలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ బి. రాజేందర్, ఎంపిడివో తిరుపతి ల ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజలందరూ కులమతాలకు అతీతంగా ఉండాలని, రాజ్యాంగం ద్వారా సక్రమంగా ఉన్న హక్కులను ప్రతి ఒక్కరు పొందాలని సూచించారు. కులాల పట్ల, వ్యక్తుల పట్ల ఆర్థిక అసమానతలు తొలగించడం, సమాజంలో అంటరానితనం అనేది లేకుండా నిర్మూలించడమే పౌర హక్కుల దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. ఈ చట్టాల పట్ల ప్రతి పౌరుడు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## గుండు మల్లన్న స్వామి ఉత్సవాలకు ఆహ్వానం

*గొల్లపల్లి, ప్రభాతవార్త :*



మండలంలోని తిర్మలాపూర్(పిడి) గ్రామంలో ఎప్రిల్ ఒకటవ తేది నుండి పదవ తేది వరకు గుండు మల్లన్న స్వామి ఆలయ ప్రతిష్ట,మహాసంప్రోక్షణ ఉత్సవ కార్యక్రమాలు జరుగుతుండగా ఉత్సవాలకు రావాలని చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి,పెద్దపల్లి ఎంపి అభ్యర్థి గడ్డం వంశీలు ఆహ్వానపత్రికను అందించిన ఆలయ కమిటీ సభ్యులు.

## ఉచిత వైద్య శిబిరం

*కొడిమ్యాల, ప్రభాతవార్త :*



కొడిమ్యాల మండలం డబ్బు తిమ్మయ్యపల్లి గ్రామంలో కమలాపూర్ అన్న యువసేన ఆధ్వర్యంలో మెడికేర్ హాస్పిటల్ కరీంనగర్ వారు ఉచిత వైద్య శిబిరం శనివారం ఏర్పాటు చేయడం జరిగింది. శిబిరంలో 200 మందికి వైద్య పరీక్షలు చేశారు. డబ్బు తిమ్మయ్యపల్లి ఎంపిటిసి డబ్బు జగన్మోహన్‌రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ సురకంటి ముత్యం రెడ్డి, గోల్కొండ రాజు, పుంద్ర మధు,రాజయ్య,మెడికేర్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద యువతి వివాహానికి ఆర్థిక సహాయం

*గొల్లపల్లి, ప్రభాతవార్త :*

నిరుపేద కుటుంబానికి చెందిన యువతి వివాహానికి ఆర్థిక సహకారం అందించిన మాజీ మంత్రి పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్,గొల్లపల్లి మండలంలోని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన పబ్బ అక్షయ ఆమె చిన్నతనంలో అమ్మ చనిపోయింది. అప్పటి నుండి అమ్మమ్మ కూలీ పనిచేస్తూ పెద్ద చేసింది. తాజా మాజీ సర్పంచ్ ఎరవేని రమేష్ వారి ఆర్థిక పరిస్థితి బాగోలేదని వివాహానికి ఆర్థిక సహకారం అందించాలని చెప్పగానే వివరాలు తెలుసుకొని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ యువతి వివాహానికి పది వేల రూపాయలు ఆర్థిక సహాకారం అందించారు. ఈ సందర్భంగా యువతి వారికి కృతజ్ఞతలు తెలిపారు.



## ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను పరామర్శించిన పలువురు నాయకులు

*జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :*



జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ తండ్రి హనుమంత రావు మరణించగా వారి కుటుంబ సభ్యులను వారి నివాసంలో కలిసి పరామర్శించిన కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్,నాయకులు శైలేంధర్‌రెడ్డి, ఎంపి అరవింద్,మాజీ మంత్రి సుద్దాల దేవయ్య,బిజెపి జిల్లా అధ్యక్షులు సత్యనారాయణరావు,మాజీ మున్సిపల్ చైర్మన్ భోగ శ్రావణి, అలాగే మాజీ ఎంపి వినోద్‌కుమార్,జెడ్పి చైర్మన్ దావ వసంత సురేష్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్,మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు,నాయకులు,తదితరులున్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు

### ప్రజలు పోలీసులకు సహకరించాలి

### గంగాధర ఎస్సై కిరణ్‌రెడ్డి

*గంగాధర,ప్రభాతవార్త.*



శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని గంగాధర ఎస్సై కిరణ్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో విలేకరులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని అన్నారు. తాగి వాహనాలు నడుపరాదని అన్నారు. తద్వారా అనుకోని సంఘటనలు జరిగితే కుటుంబాలు రోడ్డున పడుతాయని అన్నారు. యువకులు ట్రిపుల్‌రైడింగ్ చేయరాదని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా శిక్షలు ఉంటాయని అన్నారు. వేసవి కాలం అయినందున ప్రజలు ఆరు బయట పడుకుంటే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అనుమానితులు ఎదురైతే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. బైక్‌పై వెళ్తునప్పుడు హెల్మెట్ ధరించాలని అన్నారు.

## ధూళికట్టలో పౌరహక్కుల దినోత్సవం

*ఎలిగేడు,ప్రభాతవార్త :*

గ్రామాల్లో ధళితులపై వివక్ష చూపిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని ఎలిగేడు తహసీల్దార్ జె.స్వర్ణ,ఎంపీడీవో భాస్కర్‌రావులు అన్నారు. శనివారం ఎలిగేడు మండలం ధూళికట్ట గ్రామంలో పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి గ్రామంలో ఎవరైనా కులం పేరుతో జాతి పేరుతో వివక్ష చూపిస్తే ఫిర్యాదు చేయాలని సూచించారు. భారత రాజ్యాంగంలో పొందుపరిచిన చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించుకుని గ్రామంలో అందరూ కలిసికట్టుగా ఉండి అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సావిత్రమమ్మ,ఆర్ఐ శైలజ,కానిస్టేబుల్ పవన్‌తో గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఎంపీపీ, వైస్ ఎంపీపీలపై అవిశ్వాసం లేనట్లేనా?

## ఎటు తేలని అవిశ్వాస తీర్మానం

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:- రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పోయి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నాయకుల సమన్వయ లోపమా? లేక మరి ఏదైనా కారణమా అనే ప్రశ్న ప్రజల్లో నెలకొంది. ఇబ్రహీంపట్నం ఎంపీపీ జాజాల భీమేశ్వరి, వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డిలపై ఎంపిటిసీలు గత సంవత్సరం 12వ నెల 21న అవిశ్వాస తీర్మానం ఆర్డిఓ కార్యాలయంలో అందజేశారు. అనంతరం ఎంపిటిసీలు ఎంపీపీ పదవి ఆశిస్తున్న వేములకుర్తి గ్రామానికి చెందిన దేశెట్టి మమత రాజారెడ్డి ఆధ్వర్యంలో క్యాంపుకు తరలి వెళ్ళారు. ఈ సమయంలో ఎంపీపీ జాజాల భీమేశ్వరి జగన్ రావు దంపతులు అమెరికా పర్యటనలో ఉన్నారు. అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టిన సంగతి తెలవడంతో హుటాహుటిన ఇండియాకు తిరిగి వచ్చారు. అనంతరం అవిశ్వాస తీర్మానంపై హైకోర్టు నుంచి స్టే ఆర్డర్ తీసుకురావడంతో క్యాంపులో ఉన్న ఎంపిటిసీలు కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో కండువా కప్పుకుని కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకొని క్యాంపు నుంచి తిరిగి వచ్చారు. ఇది ఇలాల ఉంటే మూడు నెలల గడిచిన అవిశ్వాస తీర్మానంపై ఇంకా చిక్కుముడి వీడటం లేదు. అధికారులు కోర్టుకు సమర్పించిన పత్రాలలో తప్పిదాలు ఉండడంవల్లే ఆలస్యం జరుగుతుందని సంకేతాలు వినబడుతున్నాయి. మండలంలో 12 మంది ఎంపిటిసీలు ఉండగా బిఆర్ఎస్ నుంచి ఎంపిటిసీలు కాంగ్రెస్‌లో చేయడంతో కాంగ్రెస్ బలం 9 మందికి చేరింది. గత నెల 27న సర్వసభ్య సమావేశానికి కాంగ్రెస్ పార్టీ ఎంపిటిసీలు హాజరు కాలేదు దీంతో కోరం లేదని కారణంతో సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేసేలా చేసి తమ ఐక్యతను దాటుకున్నారు. ఇది ఇలా ఉంటే జూలై 4న ఎంపిటిసీల పదవీకాలం ముగియనుంది. నాయకులలో సమన్వయం లోపించడంతోనే అవిశ్వాస తీర్మానంపై ఎవరు పూర్తిస్థాయిలో పట్టించుకోవడం లేదని మండలంలో చర్చించుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో సమన్వయం లేకపోవడంతో అధికారం లేకున్నా బిఆర్ఎస్ పంతం నెగ్గించుకుంటుంది అని గ్రామాల్లో జోరుగా ప్రచారం జరుగుతుంది. ఎంపీపీ పదవి ఆశిస్తున్న దేశెట్టి మమత రాజారెడ్డి మద్దతు తెలిపిన ఎంపిటిసీలకు కొంత మొత్తం ముట్ట చెప్పినట్లు ప్రచారం జోరుగా వినిపిస్తుంది. ఇప్పటి వరకు ఎంపిటిసీలకు ఇచ్చినవి, క్యాంప్ ఖర్చుతో పాటు ఇతర ఖర్చులు కలుపుకొని సుమారు 10 లక్షల వరకు ఖర్చుయినట్లు తెలిసింది. నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ నాయకులు అవిశ్వాస తీర్మానంపై పట్టించుకుంటారా లేక తమకేమీ పట్టనట్లు వదిలిపెడతారా అనే సందిగ్ధం ప్రజల్లో నెలకొంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న అవిశ్వాస తీర్మానాన్ని పట్టించుకోవడం లేదా అంటే అవుననట్లే ఉంది నాయకుల తీరు మరో మూడు నెలలో పదవీకాలం ఉందని వదిలేస్తారా లేక అవిశ్వాస తీర్మానంపై ముందుకు వెళ్ళి తమ పంతం నెగ్గించుకుంటారో అనేది వేచి చూడాల్సిందే.






మెట్‌పల్లి వార్త
ఇబ్రహీంపట్నం, మల్లాపూర్



## మంత్రికి సన్మానం



ఇబ్రహీంపట్నం, మార్చి 30, ప్రభాతవార్త:- రాష్ట్ర ఆర్టీసీ రోడ్డు రవాణా శాఖ, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌ను జగిత్యాల జిల్లా సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మికుల జిల్లా అధ్యక్షుడు చెట్ల చంద్రశేఖర్ గౌడ్, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుడు నేరెళ్ళ సుభాష్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించినట్లు ఓ ప్రకటనలో తెలిపారు. హైదరాబాదులోని మంత్రి నివాసంలో శనివారం కలిసి పుష్పగుచ్చారు అందించి గీత కార్మికుల పలు సమస్యలు తెలుపగా స్పందించిన మంత్రి ఎలక్షన్ల తర్వాత సమస్యలపై చర్చిస్తామని మాట ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ప్రత్యేకంగా మంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు.

## బీసీ సంక్షేమ సంఘం కోరుట్ల నియోజకవర్గ అధికార ప్రతినిధిగా డాకూరి వెంకటేష్



మెటుపల్లి, మార్చి 30, ప్రభాతవార్త:- బీసీ సంక్షేమ సంఘం నల్ల వెంకటేశ్వర్లు మరియు బొమ్మేల శంకర్ గార్ల ఆధ్వర్యంలో డాకూరి వెంకటేష్‌ను బీసీ సంక్షేమ సంఘం కోరుట్ల నియోజకవర్గ అధికార ప్రతినిధిగా మరియు పతంగి వెంకటేష్ యాదవ్‌ను బీసీ సంక్షేమ సంఘం మెటుపల్లి డివిజన్ కార్యదర్శిగా నియమించడమైనది. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు మాట్లాడుతూ రాబోవు పార్లమెంట్ సర్వత్రిక ఎన్నికల్లో బీసీ నాయకులు అందరూ కలిసికట్టుగా పనిచేసి అందరికి అందుబాటులో ఉండి మంచి నాయకుడి ఎన్నుకోవాలని కోరడమైనది. ఇట్టి కార్యక్రమంలో బీసీ నాయకులు నల్ల వెంకటేశ్వర్లు, బొమ్మేల శంకర్, ఆవుల శ్రీకాంత్, మంచాల శివ, బాలేరావు, రాజేష్, పోతు సత్యనారాయణ మరియు మాచర్ల సాధనందం మరియు బీసీ నాయకులు పాల్గొన్నారు.

## సంక్షేమ వసతి గృహం తనిఖీ

రుద్రంగి, మార్చి 30, ప్రభాతవార్త:- రుద్రంగి మండల కేంద్రంలో ప్రభుత్వ ఎస్సీ సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి మోహన్ రెడ్డి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహంలో స్టోర్ రూమ్స్, విద్యార్థులకు అందిస్తున్న వంట వస్తువులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరం అధికంగా అడ్మిషన్లు జరిగే విధంగా వార్డెన్ కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ రవీంద్ర స్వామి హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రభుత్వ విప్ ఎంపీ అభ్యర్థిని సన్మానించిన మైలారపు లింబాద్రి



మెటుపల్లి అర్బన్, మార్చి 30, ప్రభాతవార్త: నిజామాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డిని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మన్‌ని ఈ రోజు ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి మైలారపు లింబాద్రి మెటుపల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మైలారపు రాంబాబు గార్ల నివాసానికి విచ్చేసి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి గారిని లక్ష్మన్ గారిని సాలువతో సన్మానించడం జరిగింది.

## మాజీ సర్పంచ్ మృతి పట్ల ఎంపీ అరవింద్ సంతాపం

మెటుపల్లి, మార్చి 30, ప్రభాతవార్త:- మెటుపల్లి మండలం మేడిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ ముగ్గు వీరయ్య మృతి పట్ల నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ శనివారం వారి కుటుంబాన్ని పరామర్శించి, సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వీరయ్య బిజెపి పార్టీ పటిష్టతకు చేసిన సేవలను కొనియాడారు. ఎంపీ వెంట బిజెపి రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి, మండల అధ్యక్షుడు కొమ్ముల రాజ్ పల్ రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు పీసు రాజేందర్, భూత్ అధ్యక్షుడు మేడిపల్లి బిజెపి గ్రామ శాఖ కార్యకర్తలు ఉన్నారు.



## రంజాన్ మాసం సందర్భంగా వెంకట్రావుపేట ఈద్గా దగ్గర వసతులు కల్పించాలి

### ఈద్గా కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం



మెటుపల్లి, మార్చి 30, ప్రభాతవార్త:- ముస్లింల అతి పెద్ద పండుగ రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా పట్టణంలోని మస్జిద్‌లతోపాటు వెంకట్రావు పేట్‌లోని ఈద్గా వద్ద అన్ని వసతులు కల్పించాలని కోరుతూ శనివారం మున్సిపల్ కమిషనర్ టి మోహన్‌కు వినతి పత్రం అందజేశారు. పండుగ సందర్భంగా మస్జిద్ల దగ్గర వీధిలైట్లు ఏర్పాటు చేసి, మంచి నీటి వసతి కల్పించాలని, మస్జిద్, ఖబ్రస్థాన్ చుట్టపక్కల చెత్తాచెదారం లేకుండా శుభ్రపరచాలి బ్లీచింగ్ ఫినాయిల్ చెల్లించాలని వినతిపత్రంలో కోరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి మర్కజి ఇంత జామీ కమిటీ మిల్లత్-ఏ-ఇస్లామియా కమిటీ అధ్యక్షుడు ఖుతుబోద్దీన్ పాష ఈద్గా అధ్యక్షుడు మహమ్మద్ షకీల్ ఈద్గా కమిటీ ఉపాధ్యక్షుడు షేక్ సాజిద్ మహమ్మద్ యూసుఫ్,బాబు ఖాన్,ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాసును డాక్టర్ బెజ్జారపు శ్రీనివాస్

మెటుపల్లి అర్బన్, మార్చి 30, ప్రభాతవార్త:- పట్టణంలోని సాయి శ్రీనివాస హాస్పిటల్ నందు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు బెజ్జారపు శ్రీనివాస్ ఘనంగా శాలువాతో సన్మానించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ బెజ్జారపు శ్రీనివాస్ మాట్లాడుతూ రాబోవు పార్లమెంట్ ఎలక్షన్లలో కాంగ్రెస్ అభ్యర్థి తాటిపల్లి జీవన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి జీవన్ రెడ్డికి పార్లమెంట్ పంపిస్తామని తెలిపారు. కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ అని అన్నారు. ఈ సమావేశంలో మెట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఇల్లెందుల రాజు మరియు లక్ష్మణ్ అబ్దుల్ ఆఫీస్, గురు మంత్రుల ప్రవీణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ప్రభుత్వం కక్ష పూరిత చర్యలు నిర్వహిస్తుంది



## పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త: ఎన్నికల సమయంలో బిజెపి ప్రభుత్వం కక్ష్యత పూరిత చర్యలతో కాంగ్రెస్ పార్టీకి ఐటి శాఖ నోటీసులు అందించడం బిజెపి చర్యల అని పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఐటి నోటీసుల జారి చేసినందున శనివారం అంబేద్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రధానికి సంబంధించిన అదాని చెందిన సంస్థలలో ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఎల్ఐసి నిధులను బదలాయించి ప్రజా ధనాన్ని ఆవిరి చేసిన ఘనత బిజెపి ప్రభుత్వనిదే అని అన్నారు. బిజెపి చేసిన ఘనకార్యాలకు ఎలాంటి నోటీసులు పంపడం గాని ఎలాంంటి విచారణకు అదేశించడం ఐటి ఈడి శాఖ ఎందుకు దాడులు చేయడం లేదని ప్రశ్నించారు. ఐటి ఈడి దాడులతో బిజెపి ప్రభుత్వం వేల కోట్ల విలువైన ఎలక్ట్రోల్ బాండ్లతో దేశంలో వివిద కంపెనిల ద్వారా లబ్ధి పొందిందని ఆరోపించారు. ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఐటి శాఖ ద్వారా నోటీసులు పంపడం కక్ష్య పూరిత చర్యనేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజి పట్టణ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, గడ్డం నర్సయ్య, కాముని వనిత, మాజీ డిసిసి అధ్యక్షుడు నాగుల సత్యనారయణ, అకునూరి బాలరాజు, వైద్య శివప్రసాద్, యెల్ల లక్ష్మీనారయణ ,సూర దేవరాజు, మాన్య ప్రసాద్, దేవయ్య, చందన, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంచికి మారుపేరు రిటైర్డ్ ఎంఈఓ సంపత్ రావు

రామగిరి-ప్రభాతవార్త

మంచికి మారుపేరు రిటైర్డ్ ఎంఈఓ పల్లెపాటి సంపత్ రావు అని తోటి ఉపాధ్యాయులు,ప్రధానోపాధ్యాయులు అన్నారు.ప్రతి ఉద్యోగి పదవి విరమణ అనంతరం విశ్రాంతి జీవితాన్ని ఆరంభించాల్సిన అవసరం ఉంటుందని వక్తలు అన్నారు.కమాన్‌పూర్ మండల విద్యాధికారి పల్లెపాటి సంపత్ రావు పదవి విరమణ సందర్భంగా శనివారం కమాన్‌పూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో మాట్లాడారు.ప్రతి ఉద్యోగి తన జీవిత కాలంలో పని చేసి విరమణ అనంతరం ప్రశాంత జీవితాన్ని తన కుటుంబసభ్యులతో శేష జీవితాన్ని గడపాలని ఆకాక్షించారు.తన విధి నిర్వాహణ బాధ్యతలో విద్యార్థులను ఎందరినో ఉన్నత శిఖరాలకు చేర్చినారన్నారు.ఆయన ఆశయ సాధనలో మేము మా ముందు రాబోయే ఉపాధ్యాయులు ముందుకు సాగుదామన్నారు.ఈ కార్యక్రమం సందర్భంగా విద్యార్థులు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# సీసీ కెమెరాల ఏర్పాటు బాధ్యతగా ముందుకు రావాలి

## ధర్మారంలో పోలీస్ మీ కోసం కార్యక్రమం.. అవగహన కల్పించిన ఎస్పై అంజనేయులు



కోనరావుపేట,ప్రభాతవార్త: గ్రామాల్లో సీసీ కెమెరా ఏర్పాటు కోసం బాధ్యతగా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఎస్పై అంజనేయులు కోరారు.శనివారం కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో పోలీస్ మీ కోసం కార్యక్రమం నిర్వహించగా, కార్యక్రమానికి విచ్చేసిన ఎస్పై అంజనేయులు మాట్లాడారు. గ్రామాల్లో ప్రజల రక్షణ కోసం సీసీ కెమెరాల ఏర్పాటు చేయడం తప్పని సరిగా మారిందన్నారు. ఒక్క సీసీ కెమెరా వంద పోలీసులతో సమానమన్నారు. గ్రామాలకు వచ్చిన అపరిచితులను, దొంగలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు దోహదపడుతాయన్నారు. కెమెరాల ఏర్పాటుకు స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు, కుల సంఘాలు ముందుకు రావాలన్నారు. గ్రామాల్లో ఎవరైనా అపరిచితులు సంచరిస్తే వెంటనే పోలీస్‌లకు సమాచారం అందించాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో ఉండడం వల్ల ఎవరూ కూడ కోడ్ ఉల్లంఘించవద్దన్నారు. సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టులు చేయడంతో కేసుల పాలు కావద్దన్నారు. నిరంతరం సోషల్ మీడియా పై పోలీస్‌లు నిఘా పెట్టారని అన్నారు. ప్రజలు శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్‌లకు సంపూర్ణ సహకారం అందించాలన్నారు. ఈ సమావేశంలో కానిస్టేబుల్ రాజశేఖర్,మిర్యాల్‌కార్ బాలజీ, వెంగళ వెంకన్న, పొన్నం తిరుపతి, ముడికే మల్లయ్య,అసరి రాజు, గంగుల ప్రశాంత్,అతికం శ్రీనివాస్‌గౌడ్,గంగుల ఎల్లయ్య, కొమ్ము ఎల్లయ్య, పర్శరాములు,కొమ్ము తిరుపతి, ఇప్పరాములు, అసరి అంజయ్య, రెండ్ల దేవయ్యలు ఉన్నారు.

# హాస్టల్ విద్యార్థులకు మెరుగైనా సౌకర్యాలు కల్పించాలి

## ధర్మారం హాస్టల్ ఆకస్మిక తనిఖీ

## విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్న ఎంపీడీవో

కోనరావుపేట,ప్రభాతవార్త: హాస్టల్ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మెరుగైనా సౌకర్యాలు కల్పించాలని ఎంపీడీవో శశికళ సూచించారు. శనివారం కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలోని సాంఘిక సంక్షేమ బాలుర హాస్టల్‌ను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ గ్రామాలకు చెందిన విద్యార్థులు చదువుకునేందుకు హాస్టల్ వచ్చారనీ, వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వసతుల కల్పించాలన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే దస్తులు,పుస్తకాలు, సబ్బులు సకాలంలో అందించాలన్నారు. అదేవిధంగా పౌష్టికాహారం విద్యార్థులకు మెనూ ప్రకారం అందించాలన్నారు. అనంతరం విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్‌లో ఉన్న వసతుల పై ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. ఆమె వెంట పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, హాస్టల్ వార్డేన్ శ్రీనివాస్‌లు ఉన్నారు.








# రాజన్న సిరిసిల్ల వార్త



సిరిసిల్లాటౌన్, తంగెళ్లపల్లి, ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట, వీరన్నపల్లి, గంభీరావుపేట

# కులవివక్ష చూపితే కఠిన చర్యలు తప్పవు



రామగిరి-ప్రభాతవార్త

కులవివక్ష చూపితే కఠిన చర్యలు తప్పవని కమాన్‌పూర్ తహసిల్దార్ ఆరిపొద్దిన్ అన్నారు.కమాన్‌పూర్ మండలం నాగారం గ్రామపంచాయతీ పరిధిలోని లింగాల గ్రామంలో శనివారం పౌరహక్కుల దినోత్సవం కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ గ్రామాల్లో కలిసికట్టుగా ఉండాలని కులవివక్ష చూపకూడదని అన్నారు.దేవాలయాల్లో వివక్ష చూపకూడదని ప్రతి ఒక్కరు దేవాలయానికి వచ్చేలా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కమాన్‌పూర్ ఎస్ఐ2 జక్కు రవళి,ఏఎస్ఐ బాలాజీ నాయక్,హాస్టల్ వార్డెన్ వెంకటస్వామి,దాసరి రామస్వామి,పొనగంటి రవి,అంబటి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# మూడవరోజు రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవ వేడుకలు



రామగిరి-ప్రభాతవార్త

కమాన్‌పూర్ మండల కేంద్రంలోని పిల్లిపల్లె గ్రామంలో గల రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవ వేడుకలు శనివారంతో మూడవరోజుకు చేరుకున్నాయి.ఈ సందర్భంగా గౌడ కులస్తులు కమాన్‌పూర్ గ్రామంలో జోగు తిరుగుడు కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలోని వాడవాడలా, ఇండ్లల్లో మరియు కిష్టంపల్లె, పిల్లిపల్లె, బాపూజీనగర్, హనుమాన్ నగర్ తదితర ప్రాంతాల్లో జోగు తిరిగారు.ఈ కార్యమంలో గౌడ కులస్తులు,వివిధ వర్గాల ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌పార్టీలో జోరుగా చేరికలు

దేవరుప్పుల, మార్చి30 ప్రభాతవార్త :

దేవరుప్పుల మండలకేంద్రంలో శనివారం అఖిల గార్డెన్‌లో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో చేపట్టిన చేరికలు మండలంలోని పలు గ్రామానికి చెందిన బీఆర్ఎస్‌పార్టీకి చెందిన మాజీ సర్పంచ్‌లు, వార్డుసభ్యులు, మాజీ గ్రామశాఖ అధ్యక్షులతోపాటు నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈసందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో మీకు ఉండే ప్రాధాన్యత మీకు ఉంటుందని, మా విజయంలో కీలకపాత్ర పోషించిన కాంగ్రెస్‌నాయకులకు, కార్యకర్తలకు, మా కుటుంబం అండగా ఉంటుందని, నియోజకవర్గంలో ఎప్పుడూ అందుబాటులో ఉంటామన్నారు. ప్రతీ ఒక్కరు గత ఎన్నికల్లో ఏవిధంగా కష్టపడి పనిచేశారో పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కష్టపడి పనిచేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, తొర్రూరు డీసీసీబీ చైర్మన్ కె.హరిప్రసాద్, మాజీ మండల అధ్యక్షుడు ఉప్పుల సురేష్‌బాబు, మాజీ సర్పంచ్ రెడ్డిరాజుల రమేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఇనుముల నాగరాజు, బీసీసెల్ అధ్యక్షుడు కాడబోయిన గణేష్, పార్టీ ముఖ్యనాయకులు తోటకూరి పాండు, కృష్ణ, బోనగిరి యాకస్వామి, కాసారపు ధర్మారెడ్డి, రసూల్, రవీందర్, పుల్లయ్య పాల్గొన్నారు.

# నేషనల్ మెనిఫోస్టో కమిటీ ఛైర్మన్‌గా

**- మంత్రి శ్రీధర్‌బాబు నియమితులవడం పట్ల హర్షం**
**- అభినందనలు తెలిపిన మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు**

**ముత్తారం, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో మెనిఫెస్టో కమిటీ ఛైర్మన్‌గా వ్యవహారించి, కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కీలకంగా పని చేసిన రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు కాంగ్రెస్ అధిష్టానం మరో కీలక బాధ్యతలు అప్పగించింది. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నేషనల్ మెనిఫెస్టో కమిటీకి ఛైర్మన్‌గా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును నియమించారు. నేషనల్ మెనిఫోస్టో కమిటీ ఛైర్మన్‌గా మంత్రి శ్రీధర్‌బాబు నియమితులవడం పట్ల ముత్తారం మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జక్కుల సాయి గౌడ్ హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినట్లుగానే నేషనల్ మెనిఫోస్టో కమిటీ ఛైర్మన్, మంత్రి శ్రీధర్‌బాబు నాయకత్వంలో కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ముత్తారం మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జక్కుల సాయి గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు.



# ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరు పాటించాలి..ట్రైనీ ఎస్పీ రాహల్ రెడ్డి

**తంగళ్ళపల్లి, మార్చి 30, ప్రభాతవార్త:** తంగళ్ళపల్లి మండలం కేంద్రంలోని స్థానికి పోలీస్ స్టేషన్లో పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా అన్ని పార్టీల నాయకులతో ట్రైని ఎస్పీ రాహుల్ రెడ్డి సమావేశం శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల నియమావళి అమలులో ఉంటుందని అన్నారు. ఎన్నికల ర్యాలీలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు ముందస్తుగా ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకొని నిర్వహించుకోవాలని సూచించారు. ఓటర్ ఐడికి సంబందించిన ఏమైనా సమస్యలు ఉంటే 1950 హెల్ప్ లైన్ నెంబర్‌కు తెలియజేయాలని, అలాగేసి విజిల్ ఆప్ ద్వారా ఫిర్యాదులు చేసినట్లయితే వెంటనే సంబంధిత అధికారులు స్పందించి 24 గంటల్లోపే సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. సోషల్ మీడియాపై పోలీసుల ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. సోషల్ మీడాయాపై పోలీసుల ప్రత్యేక దృష్టి సారించిదని సోషల్ మీడియాలో ఒకరిపై ఒకరు వివాదాస్పదంగా పోస్టులు చేసిన లేదా రాజకీయ పార్టీలను కించపరిచే విధంగా పోస్టులు చేసిన, ఫోటోలనుఫార్వర్డ్ చేసిన వారితో పాటు గ్రూప్ అడ్మిన్‌లపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు నడుచుకోవాలని



ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఈ పార్లమెంట్ ఎన్నికలు నిర్వహించుకునేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల రూరల్ సిఐ సదన్ కుమార్, అన్ని పార్టీల నాయకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపీ పై అవిశ్వాసం..?

**- పావులు కదుపుతున్న ఎంపీటీసీలు - ఎంపీపీ పీఠం కాంగ్రెస్ వసమయ్యేనా**
**- అవిశ్వాసానికి మొగ్గు చూపుతున్న పలువురు ఎంపీటీసీలు**
**- త్వరలోనే ఉత్కంఠకు తెరదీసేందుకు ఓ నాయకుడి ప్రయత్నాలు**

**కోనరావుపేట,ప్రభాతవార్త:** బీఆర్ఎస్ కంచుకోటగా ఉన్న కోనరావుపేటకు బీటలు పడే పరిస్థితి నెలకొంది. ఇప్పటికే కొంత మంది బీఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారు. అందులో భాగంగా కోనరావుపేట ఎంపీపీ పీఠాన్ని బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లనున్నదని పలువురి అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. మండలంలో పది మంది ఎంపీటీసీలు ఉండగా, మెజార్టీ సభ్యులంతా బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారే ఉన్నారు. అందులో బీజేపీ ఎంపీటీసీలు ఇద్దరు ఉండగా, ఒక్కరూ మాత్రమే కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు ఉన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మండలంలోని రాజకీయ పరిణామాలు తారుమారయ్యాయి. అందులో భాగంగా వెంకట్రావుపేట ఎంపీటీసీ మంజుల దంపతులు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అప్పటి నుంచి ఎంపీపీ పీఠాన్ని దక్కించుకోవాలనే ఆలోచనలో కాంగ్రెస్ పార్టీ అదిష్టానం సమాలోచనలో పడింది. అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన మరో ఎంపీటీసీ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లెందుకు అన్ని మార్గాలను చూసుకున్నాడు. తాను కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి, ఎంపీపీ పై ఆవిశ్వాసం పెట్టి, ఆ పీఠం పై కూర్చుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. అదేవిధంగా మరో ఎంపీటీసీ భర్త తన భార్యను ఎంపీపీ పీఠం పై కూర్చుబెట్టేందుకు ఇప్పటికే పలువురి ఎంపీటీసీలతో మంతనాలు జరిపినట్లు తెలిసింది. ఏది ఏమైనా కాంగ్రెస్ పార్టీ బలం మొదట్లో ఒక్కటి ఉండగా, వెంకట్రావుపేట ఎంపీటీసీ మంజుల పార్టీలోకి చేరడంతో ఇద్దరు కాగా, మరో ఎంపీటీసీ రెండు రోజుల్లో కాంగ్రెస్‌లోకి వస్తే, వారి బలం ముగ్గురికి చేరుకుంటుంది. అదేవిధంగా



బీఆర్ఎస్ పార్టీకి చెందిన కొందరు ఎంపీటీసీలతో పాటు బీజేపీకి చెందిన ఎంపీటీసీలు సైతం కాంగ్రెస్ పార్టీ చెందిన ఎంపీటీసీలు ఆవిశ్వాసం ప్రవేశపెడితే మద్దతు తెలిపే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. మరో రెండు నెలల్లో ఎంపీపీ పదవీ కాలం ముగిసిపోతున్నప్పటికి, ఒక్కసారి పీఠంను కైవసం చేసుకుంటే చరిత్రలో నిలిచిపోతామనే ఆలోచనలో ఇద్దరు ఎంపీటీసీలు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎంపీటసీలు మల్కపేట ఎంపీటీసీ చంద్రయ్య (ఎంపీపీ),నిజామాబాద్ ఎంపీటీసీ వంగపల్లి సుమలత(వైస్ ఎంపీపీ)సుద్దాల ఎంపీటీసీ కాశవేణి మమత, రామన్నపేట ఎంపీటీసీ మల్లేశం, కనగర్తి ఎంపీటీసీ లక్ష్మి, మామిడిపల్లి ఎంపీటీసీ ప్రభాకర్‌రావు, కోనరావుపేట ఎంపీటీసీ దేవరకొండ చారీ, నిమ్మపల్లి ఎంపీటీసీ భారత, వెంకట్రావుపేట ఎంపీటీసీ మంజుల, కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంపీటీసీ బావుసాయిపేట ఎంపీటీసీ యాస్మిన్, బీజేపీ పార్టీకి చెందిన ఎంపీటీసీలు వట్టిమల్ల ఎంపీటీసీ రేణుక,కొలనూర్ ఎంపీటీసీ ప్రవీణ్‌లు ఉన్నారు. ఇటీవల బీఆర్ఎస్ పార్టీ నుంచి మంజుల ఎంపీటీసీ కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగిందన్నారు. త్వరంలోనే కొందరి ఎంపీటీసీల మద్ధతును కూడగట్టుకోని ఆవిశ్వాసం పెట్టి, కాంగ్రెస్ ఖాతాలో ఎంపీపీ స్థానాన్ని వేసుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నటున తెలిసింది.

# క్రీడలలో మంచి ప్రతిభ కనబరిచిన బాలికలకు ప్రోత్సాహకం

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** క్రీడలలో మంచి ప్రతిభ కనబరిచిన బాలికలను ప్రోత్సహించేందుకు వారికి నగదు బహుమతులు అందించామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ అన్నారు. క్రీడలలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థినీలకు శనివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో నగదు ప్రోత్సాహక బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 14 మండలాల వారీగా జిల్లా విద్యా శాఖ అధికారి నేతృత్వంలో నిర్వహించిన క్రీడా పోటీలలో మంచి ప్రతిభ కనబరిచిన 14 మంది బాలికలను ఎంపిక చేసి, ఒక్కొక్కరికి 3వేల 300 రూపాయలు ప్రోత్సాహకం చొప్పున చెక్కులు అందించామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఎ.సురేష్, పిఈటి, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.



## వార్త కథనానికి స్పందన

# సీసీ రోడ్డు మధ్యలో అడ్డుగా ఉన్న విద్యుత్ స్థంభం తొలగించారు




**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలో సీసీ రోడ్ల పేరుతో ప్రభుత్వ ప్రజాధనం వృధా అనే శీర్షికన గత నాలుగు నాలుగు రోజుల కిందట వార్త దినపత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన అధికారులు సదరు కాంట్రాక్టర్ ఇటీవల గ్రామంలో పోసిన సీసీ రోడ్డు మధ్యలో అడ్డుగా ఉన్న విద్యుత్ స్థంబాన్ని శుక్రవారం రోజున తొలగించారు. దీంతో రోడ్డు మధ్యలో అడ్డుగా ఉన్న విద్యుత్ స్థంభం తొలగించడంతో రాకపోకలకు ఇబ్బంది లేకుండా మార్గం సుగమం అవడంతో వీధి వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తొలగించిన విద్యుత్ స్థంబాన్ని కూడా వీధిలో ఎవరికి ఇబ్బంది కలగకుండా మరో పక్కకు వేశారు. అసలు సీసీ పోసే ముందు సమయంలోనే అడ్డుగా విద్యుత్ స్థంభం ఉన్నది అని గుర్తించి ప్రత్యామ్నాయం చూసి ఉంటే ఈ అదనపు తొలగింపు ఖర్చు తప్పేదని గ్రామస్థులు ప్రభాతవార్తతో అంటున్నారు. గ్రామాల్లో మార్చి నెల ముగుస్తున్నందున వెంట వెంటనే సీసీలు వేసి చేతులు దులుపుకోకుండా కనీస నిబంధనలు పాటించాలని, అవసరమైన చోట మాత్రమే సీసీలు వేయాలని, అధికారుల పర్యవేక్షణ కచ్చితంగా ఉండాలని చిగురుమామిడి మండల ప్రజలు కోరుతున్నారు. చాలా తక్కువ సమయంలో ఎక్కువ సంఖ్యలో గ్రామాల్లో సిమెంట్ రోడ్లు పోస్తున్న క్రమంలో ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తు కాంట్రాక్టర్లను అభినందిస్తున్నారు.

## వార్త కథనానికి స్పందన

# కదిలిన వ్యవసాయశాఖ యంత్రాంగం

**- పంటల సస్యరక్షణ చర్యల పై రైతులకు అవగహన**
**- క్షేత్ర స్థాయిలో పంటల పరిశీలన**
**- మేడ విరుపు తెగులు పై రైతులకు సూచనలు**



**కోనరావుపేట,ప్రభాతవార్త:** పంట నష్టపోయిన రైతులకు భరోసా కల్పించేందుకు, పంటల సస్యరక్షణ చర్యల కోసం క్షేత్ర స్థాయిలో వ్యవసాయశాఖ యంత్రాంగం వెళ్లింది. శనివారం వార్త దినపత్రికలో 'మండుతున్న ఎండలు..ఎండుతున్న పంటలు' అనే శీర్షిక ప్రచురితం కావడంతో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశాల మేరకు వ్యవసాయశాఖ యంత్రాంగం కదిలింది. కోనరావుపేట మండలంలోని పలు గ్రామాల్లో ఏఈవోలు క్షేత్ర స్థాయిలో పంటలను పరిశీలించి, పంటల రక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు,సూచనలు చేశారు. అదేవిధంగా నష్టపోయిన పంటలను సైతం అంచనా వేసి, రైతులకు దిగాలు చెందకుండా, ప్రభుత్వం అదుకునేలా తమ వంతు కృషి చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఏమైనా సందేహాలుంటే రైతులను నేరుగా తమను సంప్రదించాలని, రైతులు పంటలు సాగే సమయంలో తమ సలహాలు, సూచనలు పాటించాలని ఏఈవోలు తెలిపారు.

## ఎండిపోతున్న వరి పొలాలను

# పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి

**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండలం పిట్టల ఎల్లయ్యపల్లి, కనగర్తి గ్రామాలలో ఎండిపోతున్న వరి పైరును, సాగునీటి కాలువలను పెద్దపల్లి జిల్లా వ్యవసాయ అధికారి దోమ ఆదిరెడ్డి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రస్తుతం కాలువల ద్వారా వస్తున్న నీటిని రైతులు వృధా చేయకుండా పొదుపుగా వాడుకుంటూ ప్రత్యామ్నాయంగా ఇంకోక తడులకు బావుల మీద నీటిని అందించుకుంటూ అలాగే తోటి రైతుల సహకారం తో పంటలను కాపాడు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో డి. నాగార్జున, ఏఈవో సతీష్, రైతులు మద్దికుంట సమ్మయ్య, మేరుగు మాణిక్యం పాల్గొన్నారు.



# వానాకాలం రబీ కొనుగోళ్లలో ఇబ్బందులు లేకుండా చూడాలి

- మిల్లర్ల సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకువెళ్తా
- జిల్లాలో 341 కొనుగోలు కేంద్రాలకు ఇన్చార్జిల ఏర్పాటు





**కరీంనగర్, ప్రభాతవార్త:** జిల్లాలోని రైస్ మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై సానుకూలంగా వ్యవహరించి సహాయ సహకారాలను అందిస్తానని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వానాకాలం రబీ కొనుగోలుపై మిల్లర్లు, సివిల్ సప్లై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఇప్పటివరకు ధాన్యం కొనుగోలులో ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాలేదని, ఇకపై కూడా అదే విధంగా కొనుగోలు జరిగేలా మిల్లర్లు సహకరించాలని కలెక్టర్ కోరారు. ధాన్యం కొనుగోలులో ఖచ్చితంగా ఎఫ్ఏక్యూ ప్రమాణాలను పాటించాలని తెలిపారు. క్రాప్ పురుగు వల్ మిల్లర్లు ఎదుర్కొనే సమస్యలపై ఎఫ్‌సిఐ అధికారుల సమీక్షిస్తానని, అదేవిధంగా హమాలీ ట్రాన్స్పోర్ట్ తదితర ఇబ్బందులపై చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. రబీలో బాయిల్డ్ రైస్ మాత్రమే చేయడానికి మిల్లర్లు ముందుకు రావడంతో వారి నుండి రిప్రజెంటేషన్ తీసుకున్న కలెక్టర్ దానినిపై అధికారులకు పంపిస్తానని పేర్కొన్నారు. రానున్న రబీ కొరకు మిల్లర్లు ఇబ్బందులు ఎదుర్కొకుండా ఇప్పటినుడే చర్యలు చేపట్టాలని సూచించారు. క్షేత్రస్థాయిలో మిల్లులను తనిఖీ చేస్తానని ఆమె తెలిపారు. ప్రతిరోజు 3873 మిల్లింగ్ టార్గెట్ జరిగేలా చూడాలని, మిల్లింగ్‌లో వెనుకబడిన మిల్లర్లు ప్రగతిని సాధించాలని ఆమె పేర్కొన్నారు. గన్ని సమస్యలు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో 341 కొనుగోలు కేంద్రాలకు ఇన్చార్జీలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. అధికారులు మిల్లర్లు సమన్వయంతో వ్యవహరించి రైతులు ఇబ్బందులు ఎదుర్కొకుండా చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, డిఎస్ఓ గౌరీ శంకర్, పౌరసరఫరాల అధికారి రజినీకాంత్, ఏఎస్ఓ సురేష్, రైస్ మిల్లర్ల అసోసియేషన్ సభ్యులు, ఇతర మిల్లర్లు పాల్గొన్నారు.

# రైతన్నకు కన్నీరు పెట్టించిన ప్రభుత్వాలకు పుట్టగతులుండవు

- కాంగ్రెస్ పార్టీకి రైతులే తగిన బుద్ధి చెబుతారు
- అన్నదాత కుటుంబాల్లో వెలుగులు నింపిన ఘనత ముమ్మాటికీ మాజీ సిఎం కెసిఆర్ే
- పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.25వేలు చెల్లించాలి
- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ - పెద్దపల్లిలో 36 గంటల నిరసన దీక్ష ప్రారంభం



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** రైతన్నకు కన్నీరు పెట్టించిన ప్రభుత్వాలకు పుట్టగతులుండవని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పట్లో తెలంగాణ రైతులు ఎదుర్కొన్న పరిస్థితులు మళ్లీ ఇప్పుడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు అయ్యాక కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్పన్నమయ్యేలా ఉన్నాయని, ప్రస్తుత ఎండిపోతున్న పంటలను చూస్తే అది అర్థమవుతుందని మాజీ మంత్రి, బిఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. పెద్దపల్లి జిల్లాలోని రాఘవాపూర్ వద్ద గల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం 36గంటల రైతు నిరసన దీక్ష శిబిరం ప్రారంభం అయ్యింది. ఈ దీక్షలో మాజీ మంత్రి,బిఆర్ఎస్ పెద్దపల్లి అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, ప్రభుత్వ మాజీ విప్, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి వంద రోజుల్లో ఇచ్చిన హామీలు దేవుడెరుగు కానీ 138 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. తెలంగాణ ఏర్పాటు తరువాత టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి కెసిఆర్ కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించి అన్నదాతల కుటుంబాల్లో వెలుగులు నింపారని అన్నారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రైతులకు సరిగ్గా సాగునీరు అందించక రైతుల కుటుంబాల్లో వెలుగులను ఆర్పేస్తుందని అన్నారు. ఎండిపోయిన యాసంగి పంటలకు నీళ్లు అందించి కాపాడాలని డిమాండ్ చేశారు. పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్ట్ చారిత్రాత్మకంగా నిలిచిపోతుందని, బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ రైతును రాజుగా మార్చారని అన్నారు. మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో పూర్తిగా రాష్ట్రంలో పరిస్థితులు మారిపోయాయని అన్నారు. రైతులు పంటలు ఎండిపోయి కన్నీరు పెడుతున్నారని అన్నారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 5వేల పరిహారం చెల్లించాలని అన్నారు.పండిన పంట కొనేటప్పుడు ప్రభుత్వ హామీ మేరకు క్వింటాల్‌కు 500 రూపాయల బోనస్ చెల్లించాలని, రెండు లక్షల రుణ మాఫీ చేయాలని, ప్రభుత్వం హామీ మేరకు ఎకరాకు ఒక్కంటికి 15వేల రూపాయలు రైతు బంధు చెల్లించాల డిమాండ్ చేశారు. బ్యాంక్ అధికారులు రైతులపై చేస్తున్న బలవంతపు రుణ వసూళ్లను వెంటనే ఆపేయాలని, గత ప్రభుత్వం రైబీ బీమా కిస్తు ఆగస్టు 2023 వరకు చెల్లించిందని, రైతు బీమా డబ్బులు వెంటనే చెల్లించి రైతులను ఆదుకోవాలని, శ్రీరాంసాగర్‌లో ఉన్న నీళ్లు విడుదల చేసి తక్షణమే పంటలు కాపాడాలని, కరెంట్ కోతలను అదుపు చేసి, 24గంటల కరెంట్‌ను అందించాలని డిమాండ్ చేశారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో రైతన్నలు కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ నిరసన దీక్ష చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ తదితరులున్నారు.

# పోలీస్ రిటైర్మెంట్ కేవలం వృత్తికే... వ్యక్తిత్వానికి కాదు

- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్
- పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులకు ఆత్మీయ వీడ్కోలు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పోలీసు రిటైర్మెంట్ కేవలం తన వృత్తికే కానీ తన వ్యక్తిత్వానికికాదని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా పోలీసు శాఖలో సేవలందించి పదవీ విరమణ పొందిన రామగుండం పిసిఆర్ ఎఎస్ఐ వెంకటేశ్వర్ రావు, రామగుండం పిఎస్ హెడ్ కానిస్టేబుల్ సిహెచ్.సత్తయ్య, రామగుండం ఎఆర్ హెడ్‌కానిస్టేబుల్ పి.అంజయ్య, బసంతనగర్ పిఎస్ హెడ్ కానిస్టేబుల్ ఎండి.అజీజ్‌బేగ్ పదవీ విరమణ ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమాన్ని రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ హాజరై పదవీ విరమణ పొందిన వారికి శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించి, వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పదవీ విరమణ ప్రతి ఒక ఉద్యోగికి తప్పదని, ఉద్యోగంలో ఉన్నప్పుడు చేసిన సేవలే ఉద్యోగణాంతరం కూడా వ్యక్తి గుర్తుండేలా మంచి పేరు ప్రఖ్యాతలు తెస్తాయని అన్నారు. పదవీ విరమణ చేసిన మీరు పోలీసు కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన పోలీసు శాఖను సంప్రదించవచ్చని అన్నారు. ఇకపై కుటుంబ సభ్యులతో ఆనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి చేతన, అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, ఎఓ సతీష్, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచలింగం, స్వామి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

# కాలేజీలను చంపేద్దామనుకుంటున్నారా?

- ముఖ్యమంత్రి వెంటనే జోక్యం చేసుకోవాలి
- రేపటిలోగా ఇచ్చిన టోకెన్లకు డబ్బులు మంజూరు చేయాలి
- బండి సంజయ్ కుమార్

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, వృత్తి విద్యా కళాశాలల పరిస్థితి దుర్భరంగా మారిందని, దీనికి ప్రధాన కారణం ఫీజు రీయంబర్స్‌మెంట్ చెల్లింపుల్లో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలే అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో ఎన్నడూ ఫీజురీయంబర్స్ మెంట్ నిధులను సక్రమంగా కాలేజీలకు చెల్లించలేదని, నాటి ప్రభుత్వ నిర్వాకం వల్ల అటు కాలేజీ యాజమాన్యాలు, ఇటు విద్యార్థులు అనేక ఇబ్బందులు పడ్డారని, గత మూడేళ్లుగా ఫీజు రీయంబర్స్‌మెంట్ నిధులు చెల్లించక పోవడంతో దాదాపు రూ.7,800 కోట్ల బకాయిలు పేరుకుపోయాయని, ఫలితంగా అధ్యాపకులు, సిబ్బంది జీతభత్యాలు, కళాశాల భవన అద్దె, మెయింటెనెన్స్ ఛార్జీలు చెల్లించలేక గత మూడేళ్లలో వందలాది కాలేజీలు మూతపడ్డాయని మండిపడ్డారు. పేద, మధ్య రగతి విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసి రోడ్డున పడేసే పరిస్థితులు తలెత్తుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ అంశంపై తక్షణమే జోక్యం చేసుకోవాలని, గత ప్రభుత్వం జారీ చేసిన టోకెన్లకు సంబంధించి నిధులను రేపటిలోగా చెల్లించాలని, దీంతోపాటు నిర్దిష్ట గడువులోగా ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలన్నీ చెల్లించడంతోపాటు ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఫీజు రీయంబర్స్‌మెంట్ చెల్లింపుల విషయంలో మరింత మెరుగైన విధానాన్ని అమలు చేయాలని బీజేపీ పక్షాన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు.

## ఎస్సీ ఉపకులాలకు కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయించండి

- బండి సంజయ్‌కు 57 ఉపకులాల హక్కుల పోరాట సమితి నాయకుల వినతి

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** ఎస్సీ ఉప కులాలకు తక్షణమే కార్పొరేషన్‌ను నియమించేలా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరుతూ ఎస్సీ 57 ఉపకులాల హక్కుల పోరాట సమితి బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్‌ను కోరారు. ఈ మేరకు శనివారం కరీంనగర్‌లో ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి నాయకులు బండి సంజయ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఎస్సీ ఉపకులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పిందని వాపోయారు. తక్షణమే ఉప కులాలకు కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి బైరి వెంకటేశంను చైర్మన్‌గా నియమించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. సానుకూలంగా స్పందించిన బండి సంజయ్ ఈ అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.


## ఎమ్మెల్యే, మాజీ ఎంపీలను కలిసిన కొత్తపల్లి ఎంపీపీ, వైస్ ఎంపీపీ

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కొత్తపల్లి మండలంలో ఎక్కువ మంది కూలీలకు ఉపాధి హామీ ద్వారా పని కల్పించడంతో పాటు, నాణ్యతగా పనులు చేసినందుకు గాను కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో ప్రథమ బహుమతికి ఎంపిక చేసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ఎంపీ, మాజీ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్‌ని ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్, వైస్ ఎంపీపీ తిరుపతి నాయక్, ఎంపీటీసీలు హేమలత, పండుగ నర్సయ్య, కోఆప్షన్ సభ్యుడు షరీఫ్‌లు పుష్పగుచ్ఛాలు అందజేశారు.




# సొంతగూటికి చేరిన కోటి దంపతులు..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**



ప్రజాస్వామ్యంలో ఎప్పుడు పవర్‌దే పైచేయి.. అని చెప్పడంలో ఎంతమాత్రం అతిశయోక్తిలేదు.. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించిన తర్వాత మూడోవ విడుత అసెంబ్లీ సాధారణ ఎన్నికల్లో కుడి.. ఎడమైపోయింది. బిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాలుగు మాసాలు పూర్తి అయిన తరుణంలో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తూ, కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో జోష్ నింపుతూ, ప్రజల్లో భరోసా కల్పిస్తున్నారు. ఈ తరుణంలో రాష్ట్ర వ్యాప్తంగా వార్డు సభ్యుడు మొదలుకుని, పార్లమెంట్ సభ్యుని వరకు బిఆర్ఎస్,

బిజెపి పార్టీ శ్రేణులు పవర్ పాలిటిక్స్ వైపు అడుగులు వేస్తున్నారు. అందులో భాగంగానే కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట మున్సిపాలిటీ వైస్ చైర్మన్ దేశిని స్వప్నకోటి, వారి వర్గీయులు



జమ్మికుంట, ఇల్లందకుంట మండలాలకు చెందిన మాజీ సర్పంచులు జిల్లేల తిరుపతిరెడ్డి, హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామ మాజీ సర్పంచ్ నేరేళ్ల మహేందర్, సింగిల్‌విండో అధ్యక్షులు కల్లెం సత్యనారయణరెడ్డి, ఇల్లందకుంట ఆలయ మాజీ చైర్మన్ మధుసూధన్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచులు ఓదెలు, దేశిని శ్రీనివాస్, ఉడుత వెంకటేష్, దేవరాజ్, రామారావు, సంకిస సురేష్, రామచంద్రం, రాజ్‌కుమార్, ఓజ్జ శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, రాంబాబు, యండి ఖలీల్‌తో పాటు వందలాది మంది బిఆర్ఎస్, బిజెపి పార్టీ శ్రేణులు ఆ పార్టీలకు ముందుగా రాజీనామాలు చేసారు. అనంతరం శనివారం హైద్రాబాద్‌లో జిల్లా రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్‌బాబు, సీనియర్ కాంగ్రెస్ నేత దొంత రమేష్‌ల ఆధ్వర్యంలో పొన్నం ప్రభాకర్ చేతులమీదుగా కాంగ్రెస్ పార్టీ శాలువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.

# ఆర్థిక అభివృద్ధి ద్వారానే మహిళా సాధికారత సాధ్యం.

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

బాల వికాస స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ద్వారా ఆర్థిక అభివృద్ధి చెందాలని, అప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని బాలవికాస ప్రోగ్రాం ఆఫీసర్ లత పేర్కొన్నారు. జమ్మికుంటలో 15 మంది మహిళలకు 21 రోజులుగా కుట్టు శిక్షణలో మెలకువలు నేర్పించారు. శనివారం జమ్మికుంటలో జరిగిన ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని దీని ద్వారా ప్రతి కుటుంబం లబ్ధిపొంది ఎంతో మందికి ఆదర్శంగా నిలవాలని కోరారు. ఉత్సహవంతమైన మహిళలు ముందుకు వచ్చినట్లయితే వారికి ఆయా రంగాలలో తర్ఫీదునిచ్చి వెన్ను దన్నుగా నిలుస్తామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట




బాల వికాస కో ఆర్డినేటర్లు సుమలత, శిరీష, శిక్షకురాలు లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# 9మంది పేకాట రాయుళ్ల అరెస్టు.. 50,700రూపాయలు, తొమ్మిది సెల్‌ఫోన్‌లు స్వాధీనం..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండల పరిధిలోని తనుగుల, దాని పరిసర గ్రామాల పరిధిలో గత చాలా కాలం నుండి విచ్చలవిడిగా పేకాట ఆడుతున్నారని, పేకాటను కట్టడి చేయాలంటూ జిల్లా పోలీస్ అధికారులకు కొద్ది రోజుల క్రితం కొంత మంది ఫిర్యాదు చేయగా, శనివారం మండలంలోని శంభునిపల్లి గ్రామంలో ఒక ఇంటిలో పెద్ద మొత్తంలో పేకాటరాయుళ్లు పేకాట ఆడుతున్నారని, జిల్లాకు సమాచారం పోవడంతో

కరీంనగర్‌కు చెందిన టాస్క్‌ఫోర్స్ సిఐ రవీందర్, ఆయన టీం సభ్యులు, జమ్మికుంట సిఐ రవిల ఆధ్వర్యంలో శనివారం రాత్రి 8.30గంటల ప్రాంతంలో పేకాడుతున్న ఇంటిపై ఒక్కసారిగా రైడ్ చేసి, 50వేల 700రూపాయల నగదుతో పాటు, 9సెల్‌ఫోన్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పేకాట ఆడుతూ పట్టుబడ్డ వారిలో అట్లూరి రాజేశ్వరచారి, మాదిరెడ్డి వెంకట్‌రెడ్డి, మాదారి కృష్ణారెడ్డి, రేగుల రఘు, అప్పాల సతీష్, ప్రతాపరాజు, శివరాత్రి రాజు, కేతిపల్లి నర్సింహారెడ్డి, గుంట



శ్రీనివాస్‌రెడ్డిలను అదుపులోకి తీసుకున్న పోలీసులు జమ్మికుంట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. జమ్మికుంట పట్టణంలో సైతం పలు నివాసాలలో గుట్టుగా పేకాటలు ఆడుతున్నారని, పలువురు పోలీసుల దృష్టికి తీసుకువచ్చారు.

# ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి.. సిఐ

**వీణవంక, ప్రభాత వార్త:**

రాబోయే లోక్‌సభ సాధారణ ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి అన్నారు. శనివారం వీణవంక మండలంలోని వల్బాపూర్ గ్రామంలో జిల్లా సిపి మహాంతి ఆదేశానుసారం రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా సిఐ రవి, ఎస్ఐ తోట తిరుపతి ఆధ్వర్యంలో భద్రత దళాల జవాన్ల తో వాడవాడలా కవాతు నిర్వహించబడుతుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటర్లను రాజకీయ పార్టీలు కానీ, ఇతరులు ఎవరైనా ఇబ్బందులు గురి చేస్తే తమకు 100 కు డయల్ ద్వారా సమాచారం అందించాలని అన్నారు. అంతేకాకుండా మద్యం డబ్బులతో ప్రలోభాలకు గురి చేస్తే సమాచారం అందించాలని అన్నారు. ఎన్నికల నియమావళి అనుసరించి వాట్స్‌ప్ గ్రూప్ లలో ఎవరినైనా అవమానపరిచే విధంగా మేసేజ్ చేసిన, దానిని తిరిగి ఇతరులకు పంపిన పై ఇద్దరి పై కేసులు నమోదు చేయబడుతాయన్నారు. నిబంధనలకు విరుద్ధంగా గొడవలకు దిగిన ఎన్నికలు ఉన్నంత కాలం బైండోవర్ చేయబడతాయని అన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు గంగాడి తిరుపతి రెడ్డి, ఎక్కటి రఘుపాల్ రెడ్డి, శ్రీనివాస్ తో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.






# రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ను సన్మానించిన నూర్ భాషా నాయకులు

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కార్పొరేషన్లలో తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నూతనంగా నియామకమైన డా. మహమ్మద్ రియాజ్ పిసిసి అధికార ప్రతినిధి మ్యానిఫెస్టో కమిటి మెంబర్ ను శనివారం తెలంగాణ రాష్ట్ర నూర్ భాషా సంఘ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అంకూస్ హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారితో దూదేకుల నూర్ భాషా కార్పొరేషన్ ఏర్పాటుకు సహకరించాలని, త్వరలో సిఎం రేవంత్ రెడ్డి ఆపాయింట్‌మెంట్ తీసుకుని సంఘ సమస్యలు విన్నవించాలని కోరగా సానుకూలంగా స్పందించి సంఘ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు మహమ్మద్ అంకూస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నూర్‌భాషా నాయకులు మహమ్మద్ అమన్, రియాజ్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణానికి సీడ్ ఆర్గనైజర్ 3 లక్షల విరాళం

**వీణవంక, ప్రభాత వార్త:**



వీణవంక మండలం గంగారం గ్రామంలో గ్రామస్థులు విరాళాలతో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ నిర్మాణానికి గ్రామస్థుల కోరిక మేరకు శ్రీ రామ బయోసీడ్ ఆర్గనైజర్ ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి శనివారం ఆలయ కమిటికి అందజేశారు. మాతో సాధ్యమైతే మరింత సహాయం అందిస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కాసం వీరారెడ్డి, మాజీ సర్పంచులు, మాజీ ఉప సర్పంచులు, రైతులు, యువకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# వీణవంక వాసవి క్లబ్ అధ్యక్షునిగా రామిడి శ్రీనివాస్

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండల వాసవి క్లబ్ అధ్యక్షునిగా వీణవంక మండల కేంద్రానికి చెందిన రామిడి శ్రీనివాస్, జనరల్ సెక్రటరీగా అల్లెంకి రమేష్, కోశాధికారిగా చంద రవీందర్ లు వాసవి మాత గవర్నర్ల చేత శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. దీనికి ముఖ్య అతిధిగా హాజరై కటుకం హరీష్ లు మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు నిస్వార్ధం తో సేవలందిస్తూ వాసవి మాత ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ కుమార్, రమేష్, కేదారి, కాలికట్ శ్రీనివాస్, రాజ భాస్కర్, అకినపల్లి శ్రీనివాస్, వీణవంక మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కోటేశ్వర్ తో పాటు వీణవంక మండల ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

# దేశంలో ఉన్న దళితుల సంపద ఒక కాకా వారసుల చేతుల్లోనే

### బిజెపిలో ఉన్నంత కాలం వివేక్ కెసిఆర్ కుటుంబాన్ని వారసత్వ కుటుంబం అన్న నీవు

### కొడుక్కి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇప్పించడాన్ని ఏమంటారో ప్రజలకు చెప్పాలి

### కాంగ్రెస్ అభ్యర్థి ఒక అమూల్ బేబీ - బిజెపి పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్

పెద్దపల్లి, ప్రభాతవార్త.

దేశంలో ఉన్న దళితుల సంపద ఒక మాజీ కేంద్ర మంత్రి వెంకటస్వామి (కాకా) వారసుల చేతుల్లోనే ఉందని బిజెపి పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో శనివారం బిజెపి పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ ప్రచారం చేపట్టారు. అనంతరం స్థానిక అమర్ చంద్ కల్యాణ మడపంలో ఏర్పాటు చేసిన ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొనిమాట్లాడారు. దేశంలో ఉన్న సంపన్నులలో కేంద్ర మాజీ మంత్రి వెంకటస్వామి (కాకా) కుటుంబం ఒకటని అన్నారు. వారు కేవలం వారి స్వార్థ పూరిత ప్రయోజనాలు, వారి ఆస్తులను కాపాడుకునేందుకు మాత్రమే ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని తప్ప ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతో కాదని న్నారు.

**కాంగ్రెస్ అభ్యర్థి ఒక అమూల్ బేబీ...**

గతంలో పూటకో పార్టీ మార్చిన ప్రస్తుత చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ బిజెపి పార్టీలో ఉన్నంత కాలం కెసిఆర్ కుటుంబాన్ని వారసత్వ కుటుంబం అని విమర్శలు చేశారని, మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి అన్నదమ్ములు వివేక్, వినోద్‌లు టికెట్లు పొందారని, ఇప్పుడు కొడుక్కి కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా టికెట్ ఇప్పించడాన్ని ఏమంటారో ప్రజలకు చెప్పాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ ఒక అమూల్ బేబీ అని, అతనికి వ్యాపారాల విషయంలో తప్ప రాజకీయంగా ఏం అనుభవం లేదని, ప్రజల కష్టాలు, సమస్యలు ఎలా ఉంటాయో కూడా తెలియదని అన్నారు. పెద్దపల్లిని పాలించిన గత పాలకులు అరచేతిలో వైకుంఠం చూపించి అభివృద్ధిని మరిచిపోయారని, ఇక్కడి ప్రజలను మోసం చేసి వివేక్ కుటుంబం పదవులు అనుభవించిందని, వేల కోట్ల సంపదను దోచుకొని, దోచుకున్న డబ్బులతో దేశంలోని వివిధ రాష్ట్రాల్లో అనేక పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని తమ వ్యాపార సామాజ్రాలను విస్తరించుకున్నారని అన్నారు. వేల కోట్లకు అధిపతి అయిన కాకా వారసులు ఎస్సీ రిజర్వేషన్ స్థానాల నుంచి కాకుండా రాష్ట్రంలో ఎక్కడైనా జనరల్ స్థానాల నుంచి పోటీ చేయాలని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో బిజెపి గెలుపు ఖాయమైందని, దేశ వ్యాప్తంగా బిజెపి గెలువ బోతున్న 4వందల స్థానాల్లో పెద్దపల్లి ఒకటని ధీమా వ్యక్తం చేశారు. మూడవ సారి ప్రధానిగా మోడీ ప్రమాణ స్వీకారం చేసే ముహూర్తం ఖరారు అయ్యిందని అన్నారు

**చైనా, పాకిస్తాన్‌లను వణికించింది మోడీనే...**

కాంగ్రెస్ పాలనలో భారత్‌ను చైనా, పాకిస్తాన్, బంగ్లాదేశ్ తదితర దేశాలు భయపెట్టేవని, వారి ఒత్తిళ్లకు తలొగ్గి కాంగ్రెస్ అధిష్టానం పని చేసిందని ఆరోపించారు. ప్రధాని మోడీ అయ్యాక శత్రుదేశాల భరతం పట్టడం జరిగిందని, ప్రస్తుతం చైనా, పాకిస్తాన్ దేశాలు మోడీ దెబ్బకు విలవిలలాడుతున్నాయని అన్నారు. మోడీ దార్శనికత వల్ల శత్రు దేశాలు మనవైపు కన్నెత్తి చూడటానికి కూడా గజగజలాడుతున్నాయని అన్నారు. 500 ఏళ్ల వివాదంలో ఉన్న అయోధ్య రామమందిర నిర్మాణాన్ని పూర్తి చేసి దేశ కీర్తిని మోడీ విశ్వ వ్యాప్తం చేశారని అన్నారు.

**గెలిచిన వెంటనే రింగు రోడ్డు...**

పెద్దపల్లిలో బిజెపి గెలుపు ఖాయమైందని, తాను ఎంపీ అయ్యాక వెంటనే అభివృద్ధిపై దృష్టి సారిస్తానని, జిల్లా కేంద్రం చుట్టూ రింగ్ రోడ్డు నిర్మాణం, మైనింగ్ కళాశాల ఏర్పాటు, కేంద్రీయ విద్యాలయం, ముస్లింల ఖబరస్తాన్‌లను అభివృద్ధికి కృషి చేస్తానని, సిఎస్ఆర్ నిధులతో విద్యా సంస్థల ఏర్పాటు, గోదావరి నీళ్లను అదనపు పైప్‌లైన్‌ల ద్వారా పెద్దపల్లి రైతాంగానికి సాగునీరు అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. తనకు అవకాశం ఇచ్చి ఎంపీగా గెలిపించాలని ఓటర్లను గోమాసే శ్రీనివాస్ కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్, జిల్లా అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, పార్లమెంట్ కన్వీనరు వెంకటేశం గౌడ్, కో కన్వీనర్ గుండబోయిన లక్ష్మణ్, నాయకులు శిలారపు పర్వతాలు, తంగెడ రాజేశ్వర్ రావు, పోల్సాని సంపత్ రావు, దాడి సంతోష్, తాత రవి, గంగిపెల్లి స్వామి, రాజం మహంత, శిలారపు సంపత్, మేకల శ్రీనివాస్, గుడ్ల సతీష్, వివిధ మండలాల అధ్యక్షులు, శక్తి కేంద్రాల ఇన్‌ఛార్జిలు, బూత్ అధ్యక్షులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.





# స్థానిక మాదిగ అభ్యర్థికే కాంగ్రెస్ ఎంపీ టికెట్ ఇవ్వాలి

### పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిత్వంపై పునరాలోచన చేయాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త

పెద్దపల్లి ఎంపీ స్థానానికి స్థానికుడైన పెర్క శ్యాంకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వాలని తెలంగాణ మాదిగ ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు సుంచు మల్లేశం, జిల్లా కో కన్వీనర్ పెర్క బానేష్, కాంగ్రెస్ అధినాయకత్వానికి విజ్ఞప్తి చేశారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ పార్టీ కోసం అంకిత భావంతో పని చేసిన శ్యాంను ఎంపీ బరిలో నిలిపితే పెద్దపల్లిలో కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పెద్దపల్లి అభ్యర్థిగా ప్రకటించబడ్డ గడ్డం వంశీ అభ్యర్థిత్వాన్ని నిలిపివేసి, మాదిగ సామాజిక వర్గానికి చెందిన శ్యాంకు పోటీ చేసే అవకాశం కల్పించాలని సిఎం రేవంత్ రెడ్డిని కోరారు. శ్యాంను అభ్యర్థిగా ప్రకటిస్తే మాదిగ ఐక్య వేదిక ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం చేసి తన విజయానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా కో కన్వీనర్ బొల్లి నందయ్య, నియోజక వర్గ ఇన్చఆర్జి చొప్పదండి మల్లేశం, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు కాంపల్లి జీవన్, ఇరుగురాల రాజనర్సయ్య, కాంపల్లి తిరుపతి, పుల్లకోళ్ల లింగమూర్తి, దూడ శ్రీధర్, కల్లెపల్లి లింగయ్య తదితరులున్నారు.




# శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండాలి

### పిల్లలకు ఆరోగ్యంపై అవగాహన



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

పోషకాహారం తీసుకుంటూ శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండాలని, అలాగే మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ స్వప్న, మానసిక వైద్యులు డాక్టర్ మధూకర్ రెడ్డి అన్నారు. శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల నందు బేటీ బచావో, బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సు కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ స్వప్న, మానసిక వైద్యులు డాక్టర్ మధూకర్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు మానసికంగా ధైర్యంగా ఉండాలని, శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంటేనే పూర్తి ఆరోగ్యంతో ఉన్నట్లని అన్నారు. అనంతరం మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ స్వప్న మాట్లాడుతూ పిల్లలకు రక్షణ చట్టాలు, ఫోక్సో చట్టం, హెల్ప్‌లైన్ నెంబర్లు, సఖీ కేంద్రం సేవలు, పోష్ చట్టం తదితర వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఎంఎల్‌హెచ్‌పి అభినయ్, హెచ్ఈ మధుసూదన్, యుడిసి ప్రవీణ్ కుమార్, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త



పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

# మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

### రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు వినతి



గోదావరిఖని, ప్రభాతవార్త:

మహనీయుల జయంతి ఉత్సవాలను గోదావరిఖనిలో ఘనంగా నిర్వహించాలని కోరుతూ రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్, సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్‌ల ఆధ్వర్యంలో శనివారం వినతి పత్రాన్ని సమర్పించారు. ఏప్రిల్ 5న భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి, ఏప్రిల్ 11న మహాత్మ జ్యోతి రావు పూలే 197వ జయంతి, ఏప్రిల్ 14న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవాలటను ప్రతి సంవత్సరం నిర్వహించిన విధంగానే ప్రభుత్వ పరంగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు తగు సూచనలు, ఆదేశాలు ఇవ్వాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యేగా నూతనంగా ఎన్నికైన మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, సీనియర్ జర్నలిస్ట్ బొంకూరి మధు, సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ సలహాదారులు పులి మోహన్, నాయకులు మంతెన లింగయ్య, కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బొంతల రాజేష్, పెద్దెల్లి తేజస్విని ప్రకాష్, మాజీ కార్పొరేటర్ బొమ్మక శైలజ, ఇరుగురాల కృష్ణయ్య, దుబాసి బొందయ్య, బూడిద మహేందర్, గొర్రె నర్సింగ రావు, బొంకూరి పవన్ కుమార్, సాయి, కోల కనకయ్య, చిత్తరి సదాననందం తదితరులున్నారు.

# రామగుండం ప్రజలను సుబిక్షంగా చూడాలి

### గ్రామ దేవతలను వేడుకున్న రామగుండం ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం ప్రజలను సుభిక్షంగా చూడాలని గ్రామ దేవతలను రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ వేడుకున్నారు. రామగుండం కార్పొరేషన్ 1వ డివిజన్ విలేజ్ రామగుండంలో గ్రామ ప్రజల సహాయ, సహకారాలతో గ్రామ దేవతల విగ్రహ ప్రాణ ప్రతిష్టతోపాటు బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ పాల్గొని వేద పండితులు మురళీ శర్మ ఆధ్వర్యంలో విశేష పూజ కార్యక్రమాల అనంతరం పూర్ణ కుంభంతో గ్రామ దేవతల విగ్రహాలకు ఎమ్మెల్యే పూజలు నిర్వహించారు. ఉడత భక్తిగా 25వేల రూపాయలు కమిటీ వారికి అందజేశారు. గ్రామ దేవతలైన శ్రీ లక్ష్మి శ్రీ భూలక్ష్మి అమ్మవార్ల కరుణాకటాక్షలు రామగుండం ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని, వారికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బొంతల రాజేష్, మహంకాళి స్వామి, పాతపల్లి ఎల్లయ్య, ముదాం శ్రీనివాస్, టౌన్ అధ్యక్షులు ఈదునూరి హరిప్రసాద్, ఫిషరీస్ చైర్మన్ పల్లికొండ రాజేష్, డివిజన్ అధ్యక్షులు బొద్దుల శంకర్, సాదు రమేష్, ప్రేమ్‌కుమార్, ఈదునూరి నర్సింగ్, బద్రి రాజు తదితరులున్నారు.



# బాలల అక్రమ రవాణా నిర్మూలన పైన బాలబాలికలకు అవగాహన కార్యక్రమం

నర్సంపేట, మార్చి 30, ప్రభాతవార్త




రామవరం గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎఫ్ఎంఎం సోషల్ సర్వీస్ సొసైటీ మరియు మై ఛాయిస్ ఫౌండేషన్‌ల ఆధ్వర్యంలో సురక్షిత గ్రామ కార్యక్రమం మరియు మానవ,బాలల అక్రమ రవాణా నిర్మూలన పైన బాలబాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం పాఠశాల ఇంచార్జి ప్రధానో పాధ్యాయులు శ్రీహరి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌గా ఎఫ్ఎంఎం సంస్థ ఫీల్డ్ వాలంటీర్ బెజ్జంకి ప్రభాకర్ బాలబాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ బాలల,మహిళల సమస్యలు లేని సురక్షిత గ్రామం కొరకు గ్రామంలోని ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మన బాల్య వివాహాలు జరుగని, బాల కార్మి కులు లేని, బాలలపైన లైంగిక వేధింపులు జరుగని, బాలల అక్రమ రవాణా జరుగని, కుటుంబాలలో గృహ హింసలు జరుగని, మహిళల పైన వేధింపులు జరుగని ఒక ఆదర్శవంతమైన సురక్షిత గ్రామంగా రామవరం గ్రామాన్ని తీర్చిదిద్దుటకు గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు అనగా ఉపాధ్యాయులు, విద్యా ర్థులు, మహిళా, యువజన సంఘాలు, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు మరియు గ్రామ ప్రజలు కలిసి కట్టుగా కృషి చేయాలని తెలియ జేశారు. అనంతరం బాల బాలికలచే మంచి బాలుడు ప్రతిజ్ఞ చదివించారు. ఉపాధ్యాయ సిబ్బందికి సురక్షిత గ్రామ కార్యక్రమం బుక్‌లెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది మరియు బాలబాలికలు పాల్గొన్నారు.

# ప్రతిపక్ష నాయకులకు డిపాజిట్ దక్కొద్దు

## -ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే రామచంద్రునాయక్

మరిపెడ,మార్చి30,ప్రభాతవార్త



రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంట్‌లో కాంగ్రెస్ పార్టీని ఘనవిజయం అందించి ప్రతిపక్ష పార్టీలకు డిపాజిట్‌కూడా దక్కకుండా చేయాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. శుక్రవారం ప్రతిపక్ష టిఆర్ఎస్ నాయకుల తీరును నిరసిస్తూ గాంధీ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ కాంగ్రెస్‌పార్టీ ఎంపి అభ్యర్థి బలరాంనాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. రాష్ట్ర పార్టీ ఆదేశాలకనుగుణంగా పార్టీలో చేరికలు ఉంటాయన్నారు. పార్టీలో చేరిన నేతలను సమన్వయం చేసుకోవాలన్నారు. కొత్త నాయకుల రాకతో కొంత మంది అభద్రతాభావానికి లోనవుతున్నారని కాని గత పది సంవత్సరాలుగా తన వెన్నంటి ఉన్న నాయకులను ఎన్నటికి మరిచిపోనని వారి ప్రాధాన్యం వారిదే అన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్తను కంటికిరెప్పలా కాపాడు కుంటానని హామి ఇచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు యుద్ధసైనికుల్లా పనిచేసి పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. అంతేగాకుండా మండలస్థాయిలోని లీడర్లు కార్యకర్తలతో, మీడియాతో సత్సంబందాలు కలిగి ఉండాలన్నారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా అట్టి వారిని ఉపేక్షించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్, మండలపార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, నాయకులు కె.రవీందర్‌రెడ్డి, అంబరీష, ఎస్.కె తాజుద్దీన్, ఎండి.అజీజ్, అఫ్జల్, బట్టునాయక్, ఐలమల్లు, సాయి, సురేష్, శాన్వాజ్‌పాషా, ఉపేందర్, వెంకన్న, విజయ్, రవి, అప్సర్ పాల్గొన్నారు.

# అక్రమ వసూళ్లకు పాల్పడ్డ ఫ్లైయింగ్‌స్క్వాడ్ టీం

## -వారిపై కేసు నమోదు.. ఇద్దరు కానిస్టేబుళ్లను విధుల నుండి తొలగింపు


మహబూబాబాద్,మార్చి30,ప్రభాతవార్త

జిల్లాలో అక్రమ వాసూళ్లకు పాల్పడుతున్న ఫ్లైయింగ్‌స్క్వాడ్ టీంలను అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేసి ఇద్దరు కానిస్టేబుళ్లను విధుల నుండి తొలగించినట్లు మహబూబాబాద్ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సర్వయ్య తెలిపారు. శనివారం ఆయన వివరాలు వెల్లడిస్తూ.. లోక్ సభ ఎన్నికల సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ జిల్లాలో ఫ్లైయింగ్‌స్క్వాడ్ టీంలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు విధులు నిర్వరిస్తూ ఈ నెల 20,21వ తేదీలలో జిల్లాలోని నడివాడ, గడ్డిగూడెం, రెడ్యాల సంద్రళ్లగూడెం గ్రామాల్లోని కిరాణ షాపుల్లో తనిఖీలు నిర్వహించే సమయంలో ఎలక్షన్ కోడ్ ఉన్నందున మద్యం అమ్మకూడదని మద్యం ఎందకు అమ్ముతున్నారని వారిని ప్రశ్నించి మాకు డబ్బులు ఇస్తే మీ మీద కేసులు లేకుండా చేస్తామని చెప్పి రెడ్యాల గ్రామంలోని మంచాల వేణు వద్ద రూ.1500ఫోన్‌పే చేయించుకున్నారు. అతని స్నేహితుడు నల్లు దేవేందర్‌రెడ్డి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా స్క్వాడ్ టీంలోని ఎస్.కె సద్దాం హుస్సేన్, జూనియర్ అసిస్టెంట్‌లు పలు షాపుల నుండి నగదు తీసుకుంటూ నగదు లేని చోట వారి టీంలో ఉన్న వీడియోగ్రాఫర్ కండెం వెంకటేశ్వర్లుకు ఫోన్‌పే చేయించుకొని అతని నుండి సద్దాం హుస్సేన్ ఫోన్‌పే చేయించుకున్నారు. ఇలా అన్ని షాపుల నుండి రూ.15,100 నగదు తీసుకొని టీం టీడర్ సామ్రాజ్‌కు రూ.10,500నగదును ఇచ్చారు. ఈ మేరకు వారిని అదుపులోకి తీసుకొని కోర్టులో ప్రవేశపెట్టి జ్యూడిషియల్ రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. టీంలోని సభ్యులైన హెడ్‌కానిస్టేబుల్ రమేష్, గోపిలపై శాఖపరమైన చర్యలు తీసుకొని వారిని విధుల నుండి తొలగించామన్నారు.

# రైతన్నలవి ఎన్నో కన్నీటి గాధలు

¢ Æ ¡> »¤‰ ¢ˆ¤Æ :

వరదలతో పచ్చని పైర్లు ఉండేచోట చెరువులో నీరు లేక నెర్రెలు బారిన పొలం మడికట్లు ఎండుతున్న వరిపంటలే దర్శనమిస్తున్నాయి. పాకాల చెరువు కింద పూర్వపు నుండి గ్రామ ప్రజలు వందల ఎకరాలు



సాగుచేస్తున్నారు. వెంకంపాడులో ఇప్పుడు ఎండిన పాకాల చెరువులో వందల ఎకరాల సాగుపొలాలు ప్రశ్నార్థకంగా మారింది. మండలంలో చుట్టుప్రక్కల అన్ని ప్రాంతాల చెరువులకు నీళ్లు వస్తున్నాయి కాని వెంకంపాడు పాకాల చెరువులోకొ నీళ్లు రాక రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా ఎస్సా రెస్పి కాలువల ద్వారా ఎలమంచలి తండ మీదుగా కాలువ తీస్తే వెంకంపాడు పాకాల చెరువుకు నీళ్లు వస్తాయని సంబందిత అధికారులు స్పందించి రైతులకు నీరు ఇచ్చి పంటలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు. ఎండిపోతున్న పంటలను చూసి రైతులు నీటిని అందించి ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్ప టికైనా రైతుల బాధలకు స్పందిచంఇ ఇరిగేషన్ అధికారులు, నాయ కులు చొరవ చూపి రైతులను ఆదుకోవాలని వేడు కుంటున్నారు.



# విద్యార్థులపై నిర్లక్ష్యం..

## - 10 పరీక్షల కోసం టాటా ఏసీ వాహనం బోల్తా స్వల్ప గాయాలతో బయటపడ్డ విద్యార్థినీలు.

చిట్యాల, మార్చి 30, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ 12 మంది విద్యార్థీ నులను 10 వ తరగతి వార్షిక పరీక్ష స్థానిక సాంఘీక సంక్షేమ ఆశ్రమ పాఠశాల సెంటర్ కు టాటా ఏసీ లో తరలించారు. విద్యార్థినిలు వాహనం దిగుతున్న క్రమంలో టాటా ఏసీ వాహనం బోల్త పడింది. గమనించిన అక్కడ ఉన్న తల్లితండ్రులు విద్యార్థినిలను బయటకు లాగారు. ఈ సంఘటనలో 12 మంది విద్యార్థినీలు స్వల్పంగా గాయపడ్డారు. వెంటనే ఆసుపత్రికి తరలించి, చికిత్స అనంతరం విద్యార్థినిలు భయంతో పరీక్షకు హాజరయ్యారు. విద్యార్థిలపై నిర్లక్ష్యం వీడి ప్రభుత్వ వాహనంలో పరీక్ష కేంద్రాలకు తీసుకువెళ్లాలని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.

# ఉద్యో విరమణ అనేది రెండో ఇన్నింగ్స్

## - జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



పదవి విరమణ చేసిన ఉద్యోగులు కుటుంబం, బంధు మిత్రులతో కలిసి సుఖ సంతోషాలతో గడపటానికి రెండో ఇన్నింగ్స్ అవకాశంగా భావించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే పేర్కొన్నారు. పదవీ విరమణ పొందిన ఏఆర్ హెడ్ కానిస్టేబుళ్లు నారాయణ రెడ్డి, వెంకటయ్య, గోపాల్‌రెడ్డిలను శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆత్మీయ వీడ్కొలు పలికి, వారిని ఘనంగా సన్మానించి, వారి కుటుంబసభ్యులకు గృహోపకరణాలు అందించారు. ఈ సందర్బంగా ఎస్పీ గారు మాట్లాడుతూ దాదాపు 38 ఏళ్ళుగా విధి నిర్వహణలో అహర్నిశలు శ్రమించి, ఉత్తమ సేవలు అందించారని కినియాడారు. ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనివార్యమని, రిటైర్మెంట్ తర్వాత వచ్చే డబ్బులను ప్రణాళిక బద్దంగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉద్యోగ విరమణ అనంతరం కూడా ఏ అవసరం వచ్చినా పోలీస్ శాఖ తరుపున తమవంతు సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్. అడిషనల్ ఎస్పీ వేముల శ్రీనివాస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు నగేష్, శ్రీకాంత్, కిరణ్, జిల్లా పోలీసు అధికారుల సంఘం నేత మర్కాల యాదిరెడ్డి, పదవీ విరమణ చేసిన హెడ్ కానిస్టేబుళ్ళ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పొరుగు యువత మాక్ పార్లమెంట్ మరియు స్వీప్ అవగాహన కార్యక్రమం

నర్సంపేట, మార్చి 30, ప్రభాతవార్త




నర్సంపేటలోని జయముఖి కళాశాలలో శనివారం పొరుగు యువత మాక్ పార్లమెంట్ మరియు స్వీప్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అదనపు కలెక్టర్ సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో నర్సంపేట ఆర్‌డిఓ కృష్ణవేణి, జిల్లా ఎస్సి సంక్షేమ శాఖ అధికారి భాగ్య లక్ష్మి, జిల్లా అగ్నిమాపక అధికారి భగవాన్‌రెడ్డి, నెహ్రు యువకేంద్ర సమన్వయ కర్త అన్వేష్, యాజమాన్యం, జయముఖి కళాశాల ఎఓ శంకర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## నవత ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు




**చందుర్తి, ప్రభాతవార్త.**

చందుర్తి మండల కేంద్రంలో నవత ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలను శనివారం పాఠశాల కరస్పాండెంట్ పత్తిపాక నాగరాజు ఆధ్వర్యంలో ఘణంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం కరస్పాండెంట్ నాగరాజు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలనను అధిరోహించాలని అన్నారు. చందుర్తి నవత ఇంగ్లీష్ మీడియం పాఠశాల కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ఫలితాలను సాధిస్తుందని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం పాఠశాలలో డిజిటల్ తరగతులను ప్రారంభిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గూటికి పిట్టల భూమేష్

### త్వరలో కార్యకర్తలతో చేరిక

**చందుర్తి, ప్రభాతవార్త.**



ప్రముఖ న్యాయవాది, ముదిరాజు సంఘం రాష్ట్ర నాయకులు, బహుజన సమాజ్ పార్టీ సీనియర్ నాయకులు పిట్టల భూమేష్ వారం రోజుల క్రితం బీఎస్పీ పార్టీకి రాజీనామా చేశారు. బిఎస్పీ పార్టీకి రాజీనామా చేసిన పిట్టల భూమేష్ కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధమయ్యారు. చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్‌గా పని చేసిన పిట్టల భూమేష్ మొదటి నుంచి పెత్తందారి, భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పని చేశారు. ఇందులో భాగంగానే పిట్టల భూమేష్ గత 20 సంవత్సరాల నుంచి బహుజన సమాజ్ పార్టీలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షునిగా, రాష్ట్ర కార్యదర్శిగా వివిధ హోదాల్లో పార్టీకి సేవలు అందించారు. పిట్టల భూమేష్ 2009, 2018 ఎన్నికల్లో వేములవాడ అసెంబ్లీ నుంచి బహుజన సమాజ్ పార్టీ తరుపున ఎమ్మెల్యేగా పోటీచేశారు. ఇటీవల 2023లో సిరిసిల్ల నియోజక వర్గం నుంచి కెటిఆర్‌కు వ్యతిరేకంగా ఎమ్మెల్యేగా పోటీ చేసి మంచి ఓట్లు సాధించారు. ఇటీవల రాష్ట్రంలో బహుజన సమాజ్ పార్టీలో అంతర్గత కలహాలు నెలకొనడంతో పార్టీకి రాజీనామా చేశారు. దేశానికి మాయవతి ప్రధాని కావాలని, బలహీన వర్గాల ప్రజలందరూ కోరుతున్న నేపథ్యంలో పార్టీ జాతీయ స్థాయిలో బిసిలకు తగిన ప్రాధాన్యత ఇవ్వకుండా చూడటంతో భూమేష్ పార్టీకి రాజీనామా చేశారు. బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీతోనే న్యాయం లభిస్తుందని భావించిన పిట్టల భూమేష్ సిరిసిల్ల జిల్లా నుంచి పెద్ద ఎత్తున అభిమానులు, పార్టీకార్యకర్తలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, సిరిసిల్ల పార్టీ ఇన్‌ఛార్జి మహేందర్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధమయ్యారు.

## చందుర్తిలో బీరప్ప ఉత్సవాలు ప్రారంభం

**చందుర్తి, ప్రభాతవార్త.**

చందుర్తి మండల కేంద్రంలో బీరప్ప ఉత్సవాలు శనివారం ప్రారంభం అయ్యాయి. బీరప్ప ఉత్సవాలలో భాగంగా కామరతి కల్యాణ మహోత్సవంలో సందర్భంగా యాదవ కుల బాంధవులు బావిలో దాచిన బీరప్ప ప్రతిమలను, విగ్రహాలను బీరప్ప కళాకారులు, ఒగ్గు, డోలు చప్పుళ్లతో నృత్యాలు చేస్తూ, ఆట పాటలు, విన్యాసాలతో ఆలయానికి తీసుకు వచ్చారు. బీరప్ప ఉత్సవాలతో చందుర్తి మండల కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది.



## దేశ అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

### నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**

దేశ అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపి అరవింద్ మాట్లాడుతూ నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డి రోహింగ్యాల బంగ్లాదేశ్ ముస్లింల కోసం అభ్యర్థి అని తాను మాత్రం మోడీ సైనికుల్ని అని ఇక్కడ ఉన్న హిందువులకు మన పౌరసత్వం లభించే భారతీయులకు తాను అభ్యర్థిని అని అన్నారు. ఇటీవల జీవన్‌రెడ్డి మాట్లాడిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్న నేపథ్యంలో ఆయన జీవన్‌రెడ్డిపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. బిజెపి దేశం కోసం ధర్మం కోసం పనిచేస్తుందని గత 15 ఏళ్లలో ప్రదాని మోడీ ఆధ్వర్యంలో దేశం ఎంతో అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు మొరపల్లి సత్యనారాయణరావు, నియోజకవర్గ ఇంచార్జీ శ్రావణిప్రవీణ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళల చట్టాలపై అవగాహన సదస్సు

### అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కె.సందీప



**జనగామ టౌన్, మార్చి30 ప్రభాతవార్త :**

విద్యార్థినిలు ముందుగా విద్యపై పట్టు సాధించి తనకాళ్లపై తాను నిలబడాలని అనంతరం వివాహం చేసుకోవాలని అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కె.సందీప సూచించారు. శనివారం జిల్లా న్యాయసేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్ (ఫర్ ఉమెన్) డిగ్రీ కాలేజీలో మహిళల చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కె.సందీప హాజరై మహిళల చట్టాలపై కాలేజీ విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. అనంతరం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కె.సందీప మాట్లాడుతూ విద్యార్థినిలు ప్రథమంగా విద్యపైనే కృషి చేయాలని అనంతరం ఉద్యోగంపై తన కాళ్లపై తాను నిలబడిన తరువాతనే వివాహం చేసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా మహిళలు, విద్యార్థినిలు గుడ్ టచ్ అండ్ బ్యాడ్ టచ్ గురించి తెలుసుకొని ఉండాలన్నారు. అలాగే కట్నం ఇవ్వడం తీసుకోవడం ఒక నేరం అని తెలిపారు. వర్క్‌ప్లేస్‌లో ఆడవారికి ఏమైనా మగవారి నుంచి సమస్యలు వస్తే ఎలా ఎదుర్కోవాలో వివరించారు. అంతేగాకుండా నిర్భయ కేసు గురించి వివరించారు. ఎవరైనా మిమ్ములను మానసికంగా, శారీరకంగా ఇబ్బందులకు గురిచేసిన వాటికి సంబంధించిన చట్టాల గురించి వివరంగా విద్యార్థినిలకు తెలియ చేశారు. గృహ నిర్బంధ కేసులు మహిలలకు ఎలా ప్రొటెక్ట్ చేస్తాయో వివరించారు. సదస్సులో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.బిందు మాధురి, లీగలైడ్ డిఫెన్స్ కౌన్సిల్ చీఫ్ ఎం.రవీంద్ర, అసిస్టెంట్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ ఇ.జోత్స్న, అసిస్టెంట్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ ఆర్.శ్రీహరి, కళాశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి వారి వారకళ్యాణం

**చిల్పూర్, మార్చి30 ప్రభాతవార్త :**

చిల్పూర్ మండలం శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో శనివారం శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి వారి వారకళ్యాణంను అర్చకులు వేదమంత్రోచ్ఛరణల మధ్య అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పట్టణాలనుంచి గ్రామాల నుంచి పెద్దసంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి కళ్యాణాన్ని కన్నులపండువగా తిలకించారు. స్వామివారి కళ్యాణం అనంతరం అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నదాతలు జనగామ వాస్తవ్యులైన వంగరాణి-సత్యనారాయణ దంపతులు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో బి.లక్ష్మిప్రసన్న, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ మామిడాల యాదవరెడ్డి, ముఖ్య అర్చకులు బి.రవీందర్‌శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

**వేములవాడ, కోనారావుపేట, చందుర్తి, రుద్రంగి, బోయినపల్లి, వేములవాడ రూరల్**

## గోదావరిఖనిలో రన్ ఫర్ జీసెస్

### - పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే



**గోదావరిఖని, ప్రభాతవార్త.**

గోదావరిఖని పట్టణంలో రన్ ఫర్ జీసెస్ ర్యాలీని పాస్టర్ ఆధ్వర్యంలో చేపట్టారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తా నుంచి శనివారం చేపట్టిన ఈ ర్యాలీలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పాల్గొన్నారు. ఈ రన్ గోదావరిఖనిలోని రామగుండం కార్పొరేషన్ కార్యాలయం వరకు సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ జీసెస్ ప్రవచనాలు చాలా పవిత్రమైనవని, సేవ నిరతిని, త్యాగాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన భగవత్ స్వరూపులు జీసెస్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సోదరులు, పాస్టర్స్, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చందుర్తిలో అంధకారం



**చందుర్తి, ప్రభాతవార్త.**

చందుర్తి మండల కేంద్రంలో వీధి దీపాలు పని చేయక శనివారం రాత్రి అంధకారం నెలకొంది. గ్రామ ప్రధాన కూడలి గచ్చుబావితోపాటు ఇతర కాలనీల్లో హైమాస్ లైట్లు, వీధి దీపాలు పని చేయకపోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గ్రామంలో బీరప్ప ఉత్సవాల పండుగ ఉండటంతో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్న భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గ్రామ పంచాయతీ పాలక వర్గం లేకపోవడంతో ఈ సమస్య ఉత్పన్నమైనదని గ్రామస్తులు తెలిపారు. పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యతో ఈ సమస్య ఉత్పన్నమైందని అన్నారు.

## వేములవాడ సిఐ కరుణాకర్ బదిలీ

**వేములవాడ, ప్రభాతవార్త.**

వేములవాడ పట్టణ సిఐ కరుణాకర్‌ను బదిలీ చేస్తూ శనివారం ఐజి ఉత్తర్వులు జారీ చేశారు. అవినీతి ఆరోపణల నేపథ్యంలో మల్టీ జోన్ హైదరాబాద్‌కు బదిలీ చేశారు. రూరల్ సిఐ శ్రీనివాసులు పట్టణ ఇన్‌ఛార్జి సిఐగా బాధ్యతలు చేపట్టారు.

## ఓటు హక్కును నమోదు చేసుకోండి

**ఎలిగేడు, ప్రభాతవార్త :**



18 సంవత్సరాల నిండిన యువతి, యువకులు నూతన ఓటు హక్కును నమోదు చేసుకోవాలని ఎలిగేడు తహసీల్దార్ జె స్వర్ణ తెలిపారు. ఫస్ట్ ఏప్రిల్ 2024 వరకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఈ నెల 15 వరకు నమోదు చేసుకోవడానికి ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించందని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# వేద మంత్రోచ్ఛరణతో మార్మోగిన మొట్లపల్లి



**కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :**
మండలంలోని మొట్లపల్లి శనివారం వేద మంత్రోచ్ఛరణలతో మారు మోగింది అంగరంగ వైభవంగా దేవాలయాల ప్రారంభోత్సవ మహోత్సవ కార్యక్రమాలను గ్రామప్రజలు ఘనంగా నిర్వహించారు. మొదటిరోజు శ్రీ ఆంజనేయస్వామి దేవాలయ ప్రారంభోత్సవంతో ప్రారంభమై ఏప్రిల్ 1వ తేదీతో ముగుస్తాయి భక్తులు శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం కు గుణపతి పూజ కలశపూజ పుణ్యావాచనం మంగళ వాయిద్యాల మధ్య పూర్తి చేసుకొని అక్కడినుండి ఊరేగింపుగా నూతనంగా నిర్మించిన శ్రీ లక్ష్మీ గణపతి సుబ్రమణ్యేశ్వర సీతారామచంద్ర లక్ష్మణ ఆంజనేయ స్వామి నాగేంద్రస్వామి నవగ్రహ పార్వతీ పరమేశ్వర ధ్వజస్తంభ శిఖర సంకల్పంతో యాగశాల ప్రవేశము జరిగింది. హోమాలు అభిషేకాలు చేశారు. 3 రోజులపాటు జరిగే దేవాలయాల ప్రారంభోత్స వాల సందర్భంగా భక్తులకు నిర్వాహకులు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బోల మల్ల కౌసల్య శంకర్, మాజీ సర్పంచులు గోనే శ్యామ్, తుల మనోహర్‌రావు, మద్దసాని స్వరూప రాజయ్య, కోమాల మల్లమ్మ, మాజీ ఎంపీటీసీ సంఘని నారాయణ, ఆలయ కమిటీ సభ్యులు దోమ్మటి రవి, జంగా ప్రభాకర్‌రెడ్డి, గాజర్ల వెంకటేష్, దోమ్మటి భాస్కర్, గాజర్ల శ్రీనివాస్, ముద్దసాని సమ్మయ్య, అలుగువెల్లి రమణారెడ్డి, సంగని తిరుపతి, అలుగువెల్లి సంపత్‌రెడ్డి, ముదసాని రాజేశం, సంఘని శ్రీనివాస్, అనుముల బుచ్చయ్య, వేదపండితులు తెలంగాణ రాష్ట్ర ధూప దీప నైవేద్య రాష్ట్ర అధ్యక్షులు సతీష్‌శర్మ, దుద్దిల్ల మనోహర్‌శర్మతో పాటు పలువురు వేద పండితులు పాల్గొన్నారు.



మంథని వార్త
మంథని, మంథని ముత్తారం, కమాన్‌పూర్, రామగిరి

## దళితుల పట్ల వివక్ష చూపరాదు

ముత్తారం ఎస్ఐ ఎ.మధుసూదన్ రావు
హరిపురంలో సివిల్ రైట్స్ డే



**ముత్తారం, ప్రభాతవార్త.**
దళితుల పట్ల వివక్ష చూపరాదని ముత్తారం ఎస్ఐ ఎ.మధుసూదన్ రావు అన్నారు. ముత్తారం మండలం హరిపురం గ్రామంలోని దళిత వాడలో సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులను అంటరానివారి చూస్తూ వివక్ష చూపిస్తే చట్టపరంగా చర్యలు ఉంటాయని, రెండు గ్లాస్‌ల విధానానికి స్వస్తి పలకాలని అన్నారు. అనంతరం సివిల్ రైట్స్ డే సందర్భంగా దళితులపై అత్యాచారాల నివారణ, వివక్ష చూపకూడదని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీధర్, దళిత సంఘాల నాయకులు, హరిపురం గ్రామ ప్రజలు ఉన్నారు.

## అమ్మ కళ్లు సజీవం...

**ముత్తారం, ప్రభాతవార్త.**



ముత్తారం మండలం లక్కారం గ్రామానికి చెందిన బర్ల రాజక్క (70) అనే వృద్ధురాలు మృతి చెందగా, మృతురాలి కుటుంబ సభ్యులు ఆమె నేత్రాలను దానం చేశారు. సెంటినరీకాలనీ సదాశయ ఫౌండేషన్ కన్వీనర్, మృతురాలి బంధువు ఐలి మధు నేత్రదానంపై కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించి, నేత్రదానానికి ఒప్పించారు. దీంతో ఎల్‌విపి ఐ బ్యాంక్ టెక్నీషియన్ ఉపేందర్ సహకారంతో నేత్రాలను రాజక్క సేకరించి హైదరాబాద్ ఐ బ్యాంక్‌కు పంపించారు. మృతి చెందిన రాజక్క నేత్రాలు మట్టిలో కలవకుండా ఇద్దరు అంధులకు కంటి చూపును ప్రసాదించిన ఆమె కుమారులు బర్ల లింగయ్య, సదానందం, కూతురు కనకక్కలకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు టి.శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ బీష్మాచారి, రాష్ట్ర మీడియా కార్యదర్శి కెఎస్.వాసు, జిల్లా అధ్యక్షుడు రాజమౌళి, సిఎన్‌సి కార్యదర్శి కె.సమ్మయ్యలు అభినందనలు తెలిపారు.

## రైతు నిరసన దీక్షను విజయవంతం చేయండి

బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి

**ముత్తారం, ప్రభాతవార్త.**



పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 25వేల రూపాయల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 30న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టే 36 గంటల రైతు నిరసన దీక్షను ముత్తారం మండల బిఆర్ఎస్ శ్రేణులు, రైతులు విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. మాజీ మంత్రి, పెద్దపల్లి బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, జిల్లా జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్, పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ ఈ నెల 30న ఉదయం 6గంటల నుంచి 31న సాయంత్రం 6గంటల వరకు ఈ దీక్ష కొనసాగిస్తారని, 31న మధ్యాహ్నం ఒంటి గంటకు పెద్దపల్లి జిల్లా కేంద్రానికి ముత్తారం మండల బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు తరలి వచ్చి సంఘీభావం తెలిపి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

-జెడ్పి సీఈవో రఘువరన్



**ఇబ్రహీంపట్నం, మార్చి 30, ప్రభాతవార్త:-**
రైతులు ప్రభుత్వ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం పంటను అమ్మి సద్వినియోగం చేసుకోవాలని ఇబ్రహీంపట్నం మండల ప్రత్యేక అధికారి జడ్పీ సీఈవో రఘువరన్ అన్నారు. మండలంలోని యామాపూర్, పకీర్ కొండాపూర్ గ్రామల్లో పేదరిక నిర్మూలన సంస్థ సెర్ప ఆద్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. కాగా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ప్రత్యేక అధికారి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ ప్రభుత్వ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోని రైతులు పంటను అమ్ముకోవాలి కానీ దళారులను ఆశ్రయించి పంటను అమ్ముకోవద్దని సూచించారు. ఆయనతోపాటు ఎంపీవో కృపాకర్, ఏపీఎం శంకర్, సీసీ సాయేందర్, సివిల్ సప్లై డిప్యూటీ తాహశీల్దార్, గ్రామ సంఘం అసిస్టెంట్ మహిళలు రైతులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న సెస్ చైర్మన్ చిక్కాల రామారావ్

**తంగళ్ళపల్లి, మార్చి 30, ప్రభాతవార్త:-**
తంగళ్ళపల్లి మాజీ సర్పంచ్ అంకారపు అనిత రవీందర్‌ల కుమారుని వివాహ వేడుక సిరిసిల్ల పట్టణంలోని రగుడు సాయి మణికంఠ గార్డెన్‌లో జరగగా సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, బిఆర్ఎస్ నేతలు నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అద్యక్షుడు రాజన్న, ఫ్యాక్స్ వైప్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, పడిగల రాజు భానుమూర్తి బిఆర్ఎస్ నేతలు తదితరులు ఉన్నారు.



## చీర్లవంచలో పౌర హక్కుల దినోత్సవం



**తంగళ్ళపల్లి, మార్చి 30, ప్రభాతవార్త:-**
తంగళ్ళపల్లి మండలములోని చీర్లవంచ గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమును నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జోగం రాజు పౌరహక్కులపై అవగాహన కల్పించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. పౌర హక్కులకు భంగం కలిగిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జోగం రాజు, ఎంపీటీసీ నలువాల రేణుకా జలంధర్ రెడ్డి, ఆర్ఐ మధు, పలు శాఖల అధికారలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హాస్టల్స్‌ను తనిఖీ చేసిన డిపిఓ వీర బుచ్చయ్య



**తంగళ్ళపల్లి, మార్చి 30, ప్రభాతవార్త:-**
తంగళ్ళపల్లి మండలంలోని నేరెళ్ళ, తంగళ్ళపల్లి, బద్దెనపల్లి గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ హాస్టల్స్‌ను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిపిఓ, మండల ప్రత్యేక అధికారి వీర బుచ్చయ్య ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రభుత్వ హాస్టల్స్‌లో ఉన్న మౌలిక వసతులను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను, త్రాగునీటిని, భోజన సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నాణ్యమైన చదువుతోపాటు మంచి సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బోగం రాజు, గ్రామపంచాయతీ కార్యదర్శులు మరియు హాస్టల్ ప్రిన్సిపల్, వార్డెన్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గ్రామీణా క్రీడలతో రైతులకు మానసిక ఉల్లాసం

## జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ సాంబశివారెడ్డి

మంగపేట మార్చి30, ప్రభాతవార్త

గ్రామీణ క్రీడల్తోనే రైతులకు మానసిక ఉల్లాసమని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాశిరెడ్డి సాంబశివారెడ్డి అన్నారు. స్పిక్ కంపెనీ వారు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న రైతులకు క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. గ్రామీణ క్రీడలతోనే మానసిక ఉల్లాసం ఉత్సాహం వస్తాయని కంప్యూటర్ యుగంలో కనుమరుగు అవుతున్న గ్రామీణ క్రీడలు, సాంప్రదాయాలు గుర్తు చేసుకోవాల్సి అవసరం ఎంతైనా ఉందని ముఖ్య అతిధిగా హాజరైన నాశిరెడ్డి సాంబశివారెడ్డి అన్నారు. మంగపేట మండలంలోని అకినేపల్లి మల్లారంలో వికాస్ ఫర్టిలైజర్స్, వికాస్ అగ్రిపౌండేషన్ ఆధ్వర్యంలో స్పిక్ వరంగల్ రీజనల్ డెవలప్‌మెంట్ అధికారి పవన్ కుమార్ అధ్యక్షతన స్పిక్, గ్రీన్‌స్టార్ ఫర్టిలైజర్స్ సంస్థలు నిర్వహించిన



క్రీడలకు నాశిరెడ్డి సాంబశివారెడ్డి హాజరై పరుగు పందెం క్రీడను ప్రారంభించారు. ఈక్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. ఈకార్యక్రమంలో స్పిక్ సహాయ డెవలప్‌మెంట్ అధికారులు ప్రశాంత్, నితీష్, మాజీ రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ షేక్ మధార్ సాహెబ్, అకినేపల్లి మల్లారం, టీకొత్తగూడెం రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులుగా లోడె శ్రీనివాస్

మంగపేట మార్చి30, ప్రభాతవార్త

మంగపేట మండలం కోమటిపల్లి గ్రామానికి చెందిన లోడె శ్రీనివాస్‌ను ములుగు జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులుగా నియామకానికి సహకరించిన బిజేపీ జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం, రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు, జిల్లా పెద్ద  గరికపాటి మోహన్‌రావు, క్రిష్ణాకర్‌లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈసందర్బంగా నాపై నమ్మకంతో తనకు జిల్లా పదవి అప్పగించిన రాష్ట్ర, జిల్లా నాయకులు ఈబాధ్యతను సవాలుగా స్వీకరించి తనకు అప్పగించిన భాద్యతను పూర్తి స్థాయిలో నిర్వహిస్తానని ములుగు జిల్లాలో రైతులు పడుతున్న కష్టాలను, ఎదుర్కొంటున్న సమస్యలను బిజేపీ జిల్లా నాయకత్వం దృష్టికి తీసుకెళ్తానని వాటి పరిష్కారానికి వాటిపై పోరాటం చేస్తామని రైతులకు సహాయం అదేలా కృషి చేస్తామని ములుగు జిల్లాలో



బిజేపీ బలపడేందుకు కల్మషం లేకుండా తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. మరో సారి అవకాశం ఇచ్చిన రాష్ట్ర జిల్లా, మండల నాయకులకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# మంగపేటలో కార్యక్రమానికి హాజరైన జెడ్పీ చైర్మెన్ జ్యోతి

మంగపేట మార్చి30, ప్రభాతవార్త

ములుగు జిల్లా జెడ్పీ చైర్మెన్, నియోజక వర్గ ఇంచార్జి బడేనాగ జ్యోతి-జగదీష్ మంగపేట మండలంలోని తిమ్మంపేట గ్రామంలో పెరుక సంఘం అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు దంతనపెల్లి నరేందర్ తండ్రి బుచ్చయ్య ఇటీవలె మృతి చెందగా శనివారం తిమ్మంపేటలో పెద్ద  కర్మకు వారు హాజరై చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.మంగపేట మండలంలో ఒక కార్యక్రమానికి హాజరైన నాగజ్యోతి మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆంధోళన గురి కావాల్సిన అవసరం లేదని బీఆర్ఎస్ పార్టీకి ఆటు పోట్లు సహజమని ఎంత మంది పోయినా కార్యకర్తలు పార్టీకి అండగా ఉన్నారని వచ్చే ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటుతుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. కొందరు స్వార్ధపరులే పార్టీని వీడుతున్నారని ఆమె విమర్శించారు. ఆమె వెంట మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ, ములుగు జిల్లా రైతు బంధు మాజీ అధ్యక్షులు పల్లా బుచ్చయ్య, జిల్లా నాయకులు వత్సవాయి శ్రీధర్ వర్మ, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి



రాజూయాదవ్, పీఏసిఎస్ చైర్మెన్ తోట రమేష్, ఏటూర్‌నాగారం సర్పంచ్ ఈసం రామ్మూర్తి, చిట్టిమల్ల సమ్మయ్య, చల్లగురుగుల తిరుపతి, ఎగ్గడి అర్జున్, మండల సోషల్ మీడియా ఇంచార్జి గుడివాడ శ్రీహరి, గ్రామ ఇంచార్జి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూ వరులను ఆశీర్వాదించిన సూర్య మంగపేట మండలంలో పలు కార్యక్రమాలకు హాజరు

మంగపేట మార్చి30, ప్రభాతవార్త

మంగపేట మండలంలోని పలు కార్యక్రమాలకు హాజరైన రాష్ట్ర యువజన కాంగ్రేస్ సెక్రేటరీ, మంత్రి కుమారుడు ధనసరి సూర్య శనివారం పలువురిని ఆశీర్వదించి, మరి కొందరిని పరామర్శించారు.మంగపేట మండలంలోని తిమ్మంపేటలో ఒక వివాహ కార్యక్రమానికి హాజరయ్యారు. నూతన వధూ వరులను ఆశ్వీర్వదించారు. కాంగ్రేస్ పార్టీ నాయకులు దుర్గం బిక్షం సోదరుడు లక్ష్మీపతి-దేవీ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. చెరుపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు చిలకమర్రి శ్రీనివాస్ అక్క ముత్తినేని సరోజనమ్మ ఇటీవలె మృతి చెందగా



వారి దశధిన కర్మకు హాజరై ఆమె చిత్ర పఠానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని ధైర్యాన్ని చెప్పారు. కాంగ్రేస్ పార్టీ అండగా ఉంటుందని సూర్య పేర్కొన్నారు.

# కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

రాయపర్తి మార్చి ప్రభాతవార్త

రాయపర్తి మండలం కొలన్‌పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ పలువురు నాయకులు శనివారం పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఝూన్సి రెడ్డి సమక్షంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్‌పార్టీలోకి చేరారు.ఈ సందర్భంగా ఝూన్సి రెడ్డి వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు.

అనంతరం ఝూన్సి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చెస్తున్న అభివృద్ధికి అకర్షితులై కాంగ్రెస్‌లో చెరుతున్నారన్నారు.కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ప్రజలు బ్రాహ్మరథం పడుతున్నారని,పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ శ్రేణులు సమిష్టిగా కలిసి పని చేసి సత్తాచాటాలన్నారు.

ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు అమ్యానాయక్,మండల అధ్యక్షులు రవిందర్‌రెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా సీతారాముల కల్యాణం

ఐనవోలు,మార్చి30,ప్రభాతవార్త



ఐనవోలు మండల పరిధి రెడ్డిపాలెం గ్రామంలో నాబార్డ్ వారిచే ప్రవేశపెట్టిన ఎంఎస్‌సి స్కీం ద్వారా నందనం సొసైటీ నూతనంగా నిర్మించిన ఫంక్షన్‌హాల్‌లో సీతారాముల కల్యాణం శనివారం అంగరంగ వైభవంగా జరిపించారు.ఉమ్మడి వరంగల్ జిల్లా డిసిసి బ్యాంకు,నందనం సొసైటీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు,ఎంపీపీ మధుమతి దంపతులు స్వామివారి కల్యాణాన్ని కన్నుల పండువగా జరిపించారు.స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ తక్కలపల్లి చందర్‌రావు,పాలకవర్గ సభ్యులు బుచి చ్చరెడ్డి,ఎ లేంద్ర,చి  సంపత్,బిరు పద్మకుమారస్వామి,పూజారి రాంచంద్రు,ఎలిషా,సమ్మయ్య,జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు,జడ్పీ కో ఆప్షన్‌మెంబర్ ఉస్మాన్‌అలీ,వరంగల్ డిసివో నాగేశ్వర్‌రావు,డిసిసి బ్యాంకు డిజిఎం కురువా నాయక్,నోడల్ ఆఫీసర్ భద్రు నాయక్,వర్ధన్నపేట,ఐనవోలు మేనేజర్ సమత,శ్రవణ్,మాజీ సర్పంచ్‌లు ఆడెపు దయాకర్,జన్ను కుమారస్వామి,మండల నాయకులు బుర్ర రాజశేఖర్,మునిగాల సమ్మయ్య,నాయకులు జోజిరెడ్డి,అడ్డగుడి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన పదవతరగతి పరీక్షలు

వరంగల్ కలెక్టరేట్/ ప్రభాతవార్త:-

వరంగల్ జిల్లాలో ప్రశాంతత వాతావరణంలో పదవ తరగతి పరీక్షలు ముగిశాయి.శనివారం సోషల్ పరీక్షకు జిల్లాలో 48 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసిన తనిఖీ బృందాలు తనిఖీలు నిర్వహించడం జరిగింది. అందులో జిల్లా అబ్జర్వర్ ఎస్.విజయలక్ష్మి బాయి సందర్శించారు.జిల్లా విద్యాశాఖ అధికారి డి.వాసంతి రెండు పరీక్ష కేంద్రాలను సందర్శించడం జరిగింది.శనివారం జిల్లా వ్యాప్తంగా 9455 మంది విద్యార్థులకు 9441 మంది విద్యార్థులు హాజరయ్యారని జిల్లా విద్యాశాఖ అధికారి డి.వాసంతి తెలిపారు. ఈరోజు జరిగిన సోషల్ 14 మంది విద్యార్థులు హాజరు కాలేదని అన్నారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి వాసంతి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అడ్డంకులు లేకుండా ప్రశాంతత వాతావరణంలో 10వతరగతి పరీక్షలు జరిగాయని తెలిపారు.జిల్లాలో 31పరీక్ష కేంద్రాలను ఫ్లయింగ్ కార్డు బృందాలు తనిఖీలు చేపట్టారని ఎంఈవోలు 11 పరీక్ష కేంద్రాలను తనిఖీలు చేయడం జరిగిందని తెలిపారు.

## భారీగా తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు

మిర్యాలగూడ, మార్చి 30 ప్రభాతవార్త

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధ్వర్యంలో హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని మఠంపల్లిలో శనివారం ఏర్పాటు చేసిన నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశానికి మిర్యాలగూడ నుండి కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్) అధ్వర్యంలో చేపట్టిన కాంగ్రెస్ ర్యాలీని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్‌నాయక్ జెండా ఊపి ప్రారంభించారు. రఘువీర్‌రెడ్డి గెలుపే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ధీరావత్ స్కైలాబ్‌నాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాయం ఉపేందర్‌రెడ్డి, నూకల వేణుగోపాల్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, పొదిల శ్రీనివాస్, తమ్మడబోయిన అర్జున్, నాయకులు చిరుమర్రి కృష్ణయ్య, పగిడి రామలింగయ్యయాదవ్, పైడిమర్రి నర్సింహ్మారావు, నర్సింగ్ వెంకటేశ్వర్లు, గోదాల జానకీరాంరెడ్డి, గాలం వెంకన్నయాదవ్, సారెడ్డి శంకర్‌రెడ్డి, కందుల నర్సింహ్మారెడ్డి, అంగోతు చక్రీనాయక్, వలసాని అర్జున్‌యాదవ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన పది పరీక్షలు

చిన్నగూడూరు,మార్చి 30,ప్రభాతవార్త



ఈ నెల 18న ప్రారంభమైన పదొవ తరగతి పరీక్షలు శనివారం ప్రశాంతంగా ముగిశాయి. మండలంలోని ఐదు పరీక్ష కేంద్రాలు ఉండగా ఎటువంటి అవకతవకలు లేకుండా ప్రశాంత వాతావరణంలో విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు వ్రాశారు. పరీక్షలు ముగియడంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# క్రీడారంగం వైపు కూడా విద్యార్థులు దృష్టి సారించాలి

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**- పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినికి చెక్ అందజేత**



**ముత్తారం, ప్రభాతవార్త:** క్రీడా రంగం వైపు కూడా విద్యార్థులు దృష్టి సారించాలని, క్రీడలతో మంచి భవిష్యత్ ఉంటుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. ముత్తారం మండలం ఒడేడు గ్రామానికి చెందిన ఎస్.సంగీత ముత్తారం కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో 8వ తరగతి చదువుతుంది. కబడ్డీ పోటీల్లో పాల్గొని ఎస్.సంగీత అత్యుత్తమ ప్రతిభ కనబరచింది. ఈ మేరకు 3,300 రూపాయల నగదు ప్రోత్సాహానికి కబడ్డీ పోటీల్లో ప్రతిభ కనబరిచిన ఎస్.సంగీతకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అందజేసి, పోటీల్లో ప్రతిభ కనబరిచినందుకు అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లో కూడా ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుతూ పోటీల్లో మరింత ప్రతిభ కనబరిచిన ఉన్నత స్థాయికి చేరి, జిల్లాకు మంచి పేరు తేవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో కస్తూరి బా పాఠశాల ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.

# పిరికి పందెలు అసత్య ప్రచారాలు చేస్తున్నారు

**- ఓటమి భయంతో సోషల్ మీడియాలో ఫేక్ ప్రచారం**

**- ఇలాంటి దిగజారుడు రాజకీయాలకు ప్రజలు సరైన సమాధానం చెబుతారు**

**- మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల గరం... గరం**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గంలో రాజకీయంగా ప్రజలలో తాము గెలవమని, అడ్డదారిలో అసత్య ప్రచారాలు చేస్తున్నారని రాష్ట్ర మాజీ మంత్రి, పెద్దపల్లి బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ తీవ్రంగా ఖండించారు. ఆయనపై శనివారం నాడు సోషల్ మీడియా వేదికగా తాను పార్లమెంట్ బరిలో ఉండటం లేదని పోటీ నుంచి విరమించుకున్నట్లు తన పేరుతో ఎవరో దిగజారుడు రాజకీయాలు చేస్తూ తన పేరుతో తప్పుడు ప్రచారం చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ వార్త విలేఖరితో మాట్లాడారు. ఇప్పటికే ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చ లేక ప్రజలలోకి పోవడానికి ముఖం లేక ఇలాంటి దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికలలో ప్రజలలో గెలవమని ఓటమి భయంతో ఎదుటి వారిపై తప్పుడు ప్రచారం చేయడాన్ని ఆయన తీవ్రంగా పరిగణించారు. ప్రజలలో ఇలాంటి తప్పుడు ప్రచారం చేసి ప్రజలలో మరింత దిగజారి పోతారని కొప్పుల ఈశ్వర్ అన్నారు. రేపు జరిగే ఎన్నికలలో ప్రజలు నిజాయితీ కలిగిన రాజకీయ నాయకులకు ఓట్లు వేసి గెలిపిస్తారని అభి ప్రాయపడ్డారు. ప్రజలు చాలా విజ్ఞులని, వారు ఎప్పుడు ఎవ్వరికీ ఎక్కడ వాత పెట్టాలో వారికి తెలుసునని అన్నారు. మరోసారి ఇలాంటి నీతి మాలిన రాజకీయాలు చేయకుండా ఉండాలని ఆయన వారికి హితవు పలికారు. ఈ ఎన్నికలలో ప్రజలు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# డ్రగ్స్ మహమ్మారిని తరిమి కొట్టి, జిల్లాను డ్రగ్స్ రహితత జిల్లాగా మార్చుకుందాం

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్**

**- మండేపల్లిలో యాంటీ డ్రగ్స్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేత**





**తంగళ్ళపల్లి, మార్చి 30, ప్రభాతవార్త:** నేటి యువతరాన్ని డ్రగ్స్‌కు దూరంగా, చెడు వ్యాసనాలు విడి ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాల వైపు యువత ఆకట్టుకునేల తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం ఇండియా, టీడీఎఫ్ కెనగా సంయుక్తంగా డ్రగ్స్ అవేర్నెస్ కోసం యువతకు క్రికెట్ పోటీలను, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయం అని జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ అన్నారు. తెలంగాణను డ్రగ్స్‌ఫ్రీ రాష్ట్రంలో మార్చే కార్యక్రమంలో భాగంగా యువతలో డ్రగ్స్ మహమ్మారిపై అవగాహన కల్పించేందుకు తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామంలో తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరమ్ (టిడిఎఫ్) ఆధ్వర్యంలో గ్రామీణ యువతలో అవగాహన కోసం యాంటీ-డ్రగ్స్ అవగాహన క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్స్ మ్యాచ్‌లో రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ టీమ్, అంకుశాపూర్ క్రికెట్ టీమ్‌లు పోటీ పడగా ఆర్మ్డ్ రిజర్వ్ టీమ్ విన్నర్‌గా, అంకుశాపూర్ రన్నర్‌గా నిలిచారు. ఫైనల్ మ్యాచ్‌కి ముఖ్య అతిథి హాజరైన జిల్లా ఎస్పీ గెలిచిన వారికి సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహజన్ నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహజన్ మాట్లాడుతూ డ్రగ్స్ మూలంగా సమాజంలో జరుగుతున్న దుష్పరిణామాలను వివరిస్తూ మాదకద్రవ్యాలను తరిమి కొట్టడానికి జిల్లాలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వివిధ రకాల అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, యువత కూడా మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని యువతకు పిలుపునిచ్చారు. "యాంటి డ్రగ్ సోల్జర్ యాప్"ను పోలీస్ శాఖ విడుదల చేసిన క్యూ ఆర్ కోడ్ ద్వారా డైన్లోడ్ చేసుకోవాలని, యువత తాము డ్రగ్స్ తీసుకోవద్దని ఎవరైనా తీసుకున్నట్లు తెలిస్తే యాప్ ద్వారా పోలీస్ శాఖకు సమాచారం ఇవ్వాలని కోరారు. యువత డ్రగ్స్‌కి దూరంగా ఉండాలని, డ్రగ్స్ ఉ సంబంధించిన సమాచారాన్ని తెలంగాణ స్టేటన యాంటీ నార్కోటిక్ బ్యూరో నెంబర్ 8712671111 ఫోన్ ద్వారా తెలియజేయాలని కోరారు. అనంతరం టీడీఎఫ్ ఇండియా అధ్యక్షుడు మట్టా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ టిఎస్-ఎన్ఏబి డైరెక్టర్ సందీప్ శాండిల్య సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహజన్ చొరవతో జిల్లాలో యాంటీ-డ్రగ్స్ అవగాహన క్రికెట్ టోర్నమెంట్ టిడిఎఫ్ "ఆరోగ్యసేవ" ఆరోగ్య సేవా ప్రాజెక్ట్‌లో భాగం, ఇది మాదకద్రవ్యాల రహిత తెలంగాణను రూపొందించడానికి కృషి చేస్తుందన్నారు. టిడిఎఫ్ కెనడాకు ప్రాతినిధ్యం వహిస్తున్న విక్రమ్ మాట్లాడుతూ క్రీడలు, సాంస్కృతిక కార్యకలపాలు వంటి ఆరోగ్యకరమైన నిర్మాణాత్మక కార్యకలాపాలలో యువత నిమగ్నం చేయడం ద్వారా డ్రగ్స్‌కు దూరంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. టీడీఎఫ్ ఇండియా ప్రెసిడెంట్ మట్టా రాజేశ్వర్ రెడ్డి మట్లడుతూ ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించేందుకు సంస్థ కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్పీ రాహుల్ రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, రూరల్ సిఐ సదన్ కుమార్, ఆర్.ఐ యాదగిరి, ఎస్సై సుధాకర్, టిడిఎఫ్ యుఎస్ఎ పాస్ట్ ప్రెసిడెంట్ మురళి చింతల్పని, టిడిఎఫ్ యుఎస్ఎ బోర్డ్ మెంబర్స్ శ్రీనివాస్ గిలిపిల్లి, టిడిఎఫ్ ఇండియా జనరల్ సెక్రెటరీ వినీల్, ప్రతినిధులు చందు, చింటు, జిల్లాలోని వివిధ గ్రామాల క్రీడాకారులు యువత పాల్గొన్నారు.

# గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలి.. డిపిఓ లక్ష్మి రమాకాంత్



**కమలాపూర్, ప్రభాత వార్త:** హన్మకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో డిపిఒ లక్ష్మి రమాకాంత్ ఆకస్మిక తనిఖీ చేసి నీటి సమస్యలపై విచారణ చేపట్టారు. శనివారం కమలాపూర్ మండల కేంద్రంలోని కొత్తవాడ మార్కెట్ యార్డు, కూరగాయాల మార్కెట్ ప్రాంతాల్లో నీటి సమస్యలపై డిపిఓ లక్ష్మి రమాకాంత్ విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. మండలంలోని గ్రామాలలో అవసరమున్న చోట వెంటనే మరమ్మత్తులు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ ఎంపిడివో గుండె బాబు, ఎంపివో గజ్జల విమల, పంపు ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# అవకాశం కల్పిస్తే కరీంనగర్ ఎంపీగా పోటీ చేస్తా

**- ముఖ్యమంత్రిని కలిసిన మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం**



**గంభీరావుపేట, ప్రభాతవార్త:** అవకాశం కల్పిస్తే కరీంనగర్ ఎంపీగా పోటీ చేస్తానని మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం అన్నారు. శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. కరీంనగర్ ఎంపీగా అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రిని కోరారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై ముఖ్యమంత్రితో చర్చించినట్లు సమాచారం.

# తైక్వాండో క్రీడాకారిణికి కలెక్టర్ చేతుల మీదుగా బహుమతి



**జూలపల్లి,ప్రభాతవార్త :** తైక్వాండో క్రీడాకారిణి కి దక్షినా పురస్కారం 2023-2024 రాష్ట్ర స్థాయి తైక్వాండో క్రీడ పోటీల్లో పాల్గొని బ్రాంజ్ మెడల్ సాధించినా జూలపల్లి మండలం తెలుకుంట గ్రామంలోని కస్తూరి బాయి గాంధీ పాఠశాల విద్యార్థిని ఎ.అఖిలకు జిల్లా కలెక్టర్ ముజమిల్ ఖాన్ చేతుల మీదుగా బహుమతిగా 3300 రూపాయలు తీసుకోవడం జరిగింది. అదనపు కలెక్టర్ అరుణశ్రీ,డీఈవో మాధవి పాల్గొన్నా కస్తూరి బాయి గాంధీ పాఠశాల యాజమాన్యని ఎస్ఓ వరుణ్ జ్యోతి,శిక్షకుడు నేపూరి సతీష్ కుమార్‌ని అభినిందించారు.

# సాంకేతిక పరిజ్ఞానంతో నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషి చేయాలి

మొదటి పేజీ తరువాయి..



రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలోని డిసిపిలు, ఏసిపిలు, సిఐలు, పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ అధికారులతో కమిషనరేట్ కార్యాలయంలో యుఐ కేసులు, గ్రేవ్ యుఐ లాంగ్ పెండింగ్‌లో కేసుల పరిష్కారం, ఎస్సీ, ఎస్టీ యుఐ కేసులు, విమెన్ ఎగైన్స్ట్ కేసులు, పోక్సో కేసుల పరిష్కారం, ఎన్‌డిపిఎస్ యాక్ట్ కేసులు, ఎన్‌హెచ్ఆర్‌సి, ఎస్‌హెచ్ఆర్‌సి, మహిళా కమిషన్‌కు సంబంధించిన అప్పీలు పిటిషన్ పెండింగ్‌పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలని అన్నారు. పోక్సో, ఎస్సీ, ఎస్టీ గ్రేవ్‌కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ 60 రోజులలో పూర్తి చేసి కోర్టులో ఛార్జిషీట్ వేయాలని సూచించారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండటంతోపాటు పూర్తి పారదర్శకంగా కేసును ఇన్వెస్టిగేషన్ చేయాలని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్రీయ ఆధారాలతో దర్యాప్తు చేయాలని , తద్వారా చట్ట పరిధిలో నిందితులకు కఠినమైన శిక్షలు పడేలా చూడాలని అన్నారు. అదేవిధంగా రాబోయే ఎన్నికల సందర్భంగా పోలీసులు అందరూ ఎన్నికల సంఘం నియంత్రణలో, పర్యవేక్షణ, క్రమశిక్షణకు లోబడి పని చేయాలని సూచించారు. ఫ్రీ అండ్ పీస్‌ఫుల్, ఫెయిర్ ఎన్నికలు నిర్వహించడానికి అధికారులందరూ సమష్టిగా విధులు నిర్వహించాలని, ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగాఉంటూ ఎన్నికల సంఘం సూచనల ప్రకారం బాధ్యతాయుతంగా విధులను నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో పెద్దపల్లి డిసిపి చేతన, మంచిర్యాల డిసిపి అశోక్ కుమార్, అడిషనల్ డిసిపి అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచి ఏసిపి రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఏసిపి ఎం.రమేష్, పెద్దపల్లి ఏసిపి జి.కృష్ణ, మంచిర్యాల ఏసిపి ఆర్.ప్రకాష్, జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్, టాస్క్‌ఫోర్స్ ఏసిపిమల్లారెడ్డి, సిసిఎస్ ఏసిపి వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ ఏసిపి నర్సింహులు, ఎఆర్ ఏసిపి సురేంద్ర, కమిషనరేట్ పరిధిలోని సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.